జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 338 | హైదరాబాద్, సెప్టెంబరు 28 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## భారత్ బంద్ విజయవంతం



న్యూఢిల్లీ, హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: వివాదాస్పద సాగు చట్టాల బిల్లుకు వ్యతిరేకంగా రైతు సంస్థలు ఇచ్చిన 'భారత్ బంద్' దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన బంద్ మధ్యాహ్నం 4 గంటల వరకూ కొనసాగింది. పంజాబ్, హర్యానాల్లో జాతీయ రహదారులు, రాష్ట్ర హైవేలు, లింక్ రోడ్లు, రైల్వే ట్రాక్‌లను రైతులు దిగ్బంధం చేశారు. రోడ్లు, రైల్ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పంజాబ్‌లో రైతులు 350కి పైగా ప్రాంతాల్లో నిరసనలు చేస్తున్నారు. ప్రదర్శనా స్థలాల్లో శాంతి భద్రతల పరిస్థితిని కాపాడాలని పోలీసు బలగాలకు పంజాబ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏజీడీపీ) ఆదేశాలిచ్చారు. ధర్నా ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఉంచారు. హర్యానాలోనూ హైవేలు దిగ్బంధం చేశారు. ఒక్క జింద్ జిల్లాలోనే 25 ప్రాంతాలను దిగ్బంధం చేశారు. పశ్చిమబెంగాల్‌లోనూ వామపక్షాలు బంద్‌కు దగడంతో రైళ్ల రాకపోకలకు అవాంతరాలు ఏర్పడ్డాయి. బంద్ సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసి ఉంచాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎన్‌కేఎం) పిలుపునిచ్చింది. అయితే అత్యవసర సేవలైన ఆసుపత్రులు, మెడికల్ షాపులు, సహాయ, పునరావాస (మిగతా 2లో..)

### ఉప్పల్ బస్‌డిపో వద్ద ధర్నాలో పాల్గొన్న రేవంత్

### హనుమకొండ బస్టాండ్ వద్ద ఉద్రిక్తత

## మోదీ చేతుల మీదగా...
## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభం




న్యూఢిల్లీ, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 'ప్రధానమంత్రి డిజిటల్ హెల్త్ మిషన్' పేరుతో ఈ కార్యక్రమం చేపట్టనున్నామని గత ఏడాది ఆగస్టు 15 న ఎర్రకోట నుండి ప్రధాన మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని పైలట్ దశలో ఆరు కేంద్రపాలిత ప్రాంతాలు.. అండమాన్ అండ్ నికోబార్, చండీగఢ్, దాద్రా అండ్ నాగర్ హవేలీ, డామన్-డయ్యు, లఢక్, లక్షద్వీప్, పుదుచ్చేరిలో అమలు చేయనున్నారు. దీనికి ముందు, ఈ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ తెలియజేస్తూ, 2020 ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రధాని ప్రకటించిన ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ సోమవారం ప్రారంభం కాబోతుండటం సంతోషంగా ఉందని అన్నారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక (మిగతా 2లో..)

## భారీ వర్షాలపై కేసీఆర్ సమీక్ష..
### అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో ఢిల్లీ నుంచి సీఎం కేసీఆర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గులాబ్ తుఫాను ప్రభావంతో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కేసీఆర్ సూచించారు.

ప్రతీ జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ జిల్లా కలెక్టరేట్‌లో (మిగతా 2లో..)

## 14 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ..




హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గులాబ్ తుఫాను కారణంగా రాష్ట్రంలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. అయితే సోమవారం సాయంత్రం.. వాతావరణ శాఖ 14 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్, జనగామ, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అత్యవసరం అయితేనే బయటకు రావాలని పోలీసు శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి కేసీఆర్.. సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతీ జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

### నావల్ల హుజురాబాద్ అభివృద్ధి కావడం సంతోషం: ఈటల



హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: తన గొంతు నొక్కేందుకు సీఎం కేసీఆర్ వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని మాజీమంత్రి ఈటల రాజేందర్ దుయ్యబట్టారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్‌లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. హుజురాబాద్‌లో 20ఏళ్ల వరకు అప్లికేషన్ పెట్టుకోకుండా అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. తనవల్ల హుజురాబాద్ అభివృద్ధి కావడం సంతోషమన్నారు. కేసీఆర్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఈటల రాజేందర్ తెలిపారు.

### రాష్ట్రంలో నేడు, రేపు జరుగాల్సిన పరీక్షలు వాయిదా: విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్: గులాబ్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఉదయం నుంచి రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. మరోవైపు నేడు, రేపు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28, 29 తేదీల్లో (రేపు, ఎల్లుండి) రాష్ట్రంలో జరుగాల్సిన ఇంజనీరింగ్, డిగ్రీ పరీక్షలను వాయిదా వేశారు . ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. వాయిదా పడిన పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆమె పేర్కొన్నారు.

## ప్రతిపక్ష నాయకులే మాకు బ్రాండ్ అంబాసిడర్లు: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష నాయకులే తమకు బ్రాండ్ అంబాసిడర్లు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు పాదయాత్రలు చేస్తున్నారు. పాదయాత్రల్లో భాగంగా వారు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న వీడియోల్లో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. దీంతో వారికి పరోక్షంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, ఐటీ రంగాల ప్రగతిపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. సభ్యులు మాట్లాడిన అనంతరం కేటీఆర్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఐటీ, పరిశ్రమ రంగాలపై రాజకీయాలకు అతీతంగా మాట్లాడుకోవాలి. ఉపాధి కల్పనకు పెద్దపీట వేసే రంగంలో ఐటీ, పరిశ్రమల రంగం ఒకటి అని చెప్పొచ్చు. మన రాష్ట్రానికి జరుగుతున్న మంచి పనులను రాజకీయాలకు అతీతంగా మాట్లాడితే స్వాగతించాలి. ప్రపంచం మొత్తం నాలుగో పారిశ్రామిక విప్లవం ముంగిట మనం ఉన్నాం. స్టీమ్ ఇంజిన్ రైలు కనుగొనబడినప్పుడు మొదటి పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఎలక్ట్రిక్ శక్తితో రెండో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఈ రెండు విప్లవాలను దేశం అందుకోలేకపోయింది. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్లతో మూడో పారిశ్రామిక విప్లవం వచ్చింది. దీన్ని కొంత అందిపుచ్చుకున్నాం. ఇప్పుడు నాలుగో పారిశ్రామిక విప్లవం ముంగిట ఉన్నాం. ఇప్పుడు ఐటీ రంగంలో అద్భుతాలు సృష్టించే అవకాశం భారతదేశానికి ఉంది. నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని భారతదేశం అందిపుచ్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చు. టెలికం రంగంలో విప్లవం వచ్చింది. భవిష్యత్‌లో 3డీ



ప్రింటింగ్‌తో చిన్నచిన్న సైజు ఇండ్లను నిర్మాణం చేసే అవకాశం ఉంది. డిజిటల్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. సామాన్యుడికి ఉపయోగపడని సాంకేతికత నిష్ఫలం అని సీఎం కేసీఆర్ చెబుతారు. ఐటీ రంగంలో అభివృద్ధి జరుగుతుందని బీజేపీ, ఎంఐఎం పార్టీలు కూడా ఒప్పుకున్నాయి. (మిగతా 2లో..)



## అక్రమ అరెస్టులు ఆపలేరు




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి. అబ్దుల్లాపూర్మెట్ తుర్కయంజాల్ మున్సిపల్ లో అఖిలపక్షం ఆధ్వర్యంలో లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండ ఎండగడుతూ రోడ్డు స్తంభింపజేశారు అఖిలపక్షం నాయకులు పార్టీల నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు నిరసనగా పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకులు లతొ భాగంగా భారత్ బంద్ నిర్వహిస్తుంటే. ఆందోళన కారులను సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ, టీజేపి పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల బంద్ రాస్తారోకో చేస్తున్న సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేసి ఆదిబట్ల పోలీస్టేషన్ కు తరలించారు.

## మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందు వలన అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు పిలుపు



ఇబ్రహీంపట్నం తేదీ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్12వ వార్డు కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్ ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని భారీ వర్షాలు భాగంగా గులాబ్ తుఫాన్ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై మూడు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో పోలీసు,విద్యుత్ శాఖ తో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు అప్రమత్తం అయ్యారు అని అందుకుగాను పట్నం ప్రజలు సహకరించాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్ తెలిపారు. ఇబ్రహీం పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు గానీ, పెట్రోలింగ్ సిబ్బందికి గానీ , మున్సిపల్,రెవెన్యూ,మండల పరిషత్ అధికారులకు గాని సమాచారం అంది ఇవ్వాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలలో పాత గోడల ఇళ్లల్లో ఉండరాదని తెలిపారు.

## గులాబ్ తుఫాన్‌లో ఆగని టీకా సెంటర్లు



బాలాపూర్:సెప్టెంబర్27,ప్రజాపాలన ప్రతినిది : ప్రజలందరు కరోనా టీకా వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేషన్ కార్పొరేటర్లు అన్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ, 31వ,45వ, డివిజన్లులో కార్పొరేటర్లు, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో టీకా సెంటర్ లు సోమవారం ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ... ఆకాశానికి చిల్లు పడినట్లు వర్షం కురుస్తున్న ఆగని కోవిడ్19 వ్యాక్సినేషన్ సెంటర్లు దగ్గరికి వస్తున్న ప్రజలు,కాలనీ వాసులందరూ టీకాను సద్వినియోగం చేసుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమిల యాదగిరి ముదిరాజ్, విజయలక్ష్మి రాజు ముదిరాజ్, అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కమల కుమారి, శ్రీనివాస్, ఏఎన్ఎం సిస్టర్స్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### వరద సహాయక చర్యల్లో టీఆర్ఎస్ నాయకులు బండారి రవీందర్



మేడిపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 15వ డివిజన్లో వర్షంలో కొనసాగుతున్న సహాయక చర్యలు.గత 2 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపలేని వర్షాలు కురుస్తుండటంతో మెడీపల్లి 15వ డివిజన్ పలు కాలనీలు జలమయమయ్యాయి. ఈసందర్భంగా స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ ల అదేశాలమేరకు మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు ఆధ్వర్యంలో జేసిబి ద్వారా వర్షపు నీటిని ప్రళద్రోలే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో తెరాస నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నేతలు స్వచ్ఛందంగా భారత్ బంద్



బాలాపూర్:సెప్టెంబర్27,ప్రజాపాలన ప్రతినిధి సోమవారం కాంగ్రెస్ పార్టీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెద్దబావి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలపక్ష నాయకులతో స్వచ్ఛందంగా భారత్ బంద్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అఖిలపక్ష నాయకులు ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, కార్పొరేషన్ లోనీ భారత్ బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా కార్పొరేషన్ లోని ప్రజలు, వ్యాపారస్తులు వారు స్వచ్ఛందంగా షాపులు మూసి వేసి అఖిల పక్షాల వారికి సహక రించటం జరిగిందిని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.....కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై రైతు కు వ్యతిరేక విధానాల నీ మానుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలనీ ప్రైవేటు పరం చేయటం దారుణం అని అఖిల పక్ష నేతలు కేంద్ర ప్రభుత్వం చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బంగారు బాబు, వంగేటి ప్రభాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, గుడ్ల శ్రీను, , గట్టు బాల కృష్ణ, నవారు మల్లారెడ్డి, రమి డి శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల విజయ్ ప్రసాద్, కుమార్, నరహరి గౌడ్, లింగం, వంశీ, శ్రీశైలం, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరి మార్చుకోవాలి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :మోదీ, కెసిఆర్ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్షాలు మరియు రైతు సంఘాల పిలుపు మేరకు సోమవారం భారత్ బంద్ ధర్నాలో అఖిలపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, పాండాల శివ, సిపిఎం నాగయ్య, పగడాల యాదయ్య, బి సామెల్, జంగయ్య, సీపీఐ నాయకులు కావాలి నర్సింహ్మా, శ్రీశైలం, నరసింహ్మా, టిడిపి నాయకులు జక్కా రామ్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ పెద్దిగారి ప్రేమ్, మరియు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నరసింహ్మా, చెనమోని శంకర్, గిరిజన సంఘం జిల్లా నాయకుడు ఆంబోతు రాజు హాజరై మాట్లాడుతూ శాంతియుతంగా భారత్ బందులో భాగంగా రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్ష పార్టీల నాయకులను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారని అన్నారు.అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని, మోదీ, కెసిఆర్ ల తుగ్లక్ నిర్ణయాలతో ప్రజలు, రైతులు విసిగి వేసారి పోయారని, రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన తరుణం తొందరలోనే ఉందన్నారు. రైతు వ్యతిరేక నూతన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని, సామాన్యుడికి భారంగా మారిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని, యువతకి ఉద్యోగ కల్పన కల్పించాలని అఖిల పక్షపార్టీల తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు, రైతులు భారీ ఎత్తున పాల్గొని భారత్ బంద్ ధర్నాను విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 106 జయంతి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం రోజు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్రోద్యమం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మంత్రి దివంగత నేత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 106వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పిస్తున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు. పి. కృపేష్ గారు . ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకులలి నుండి ఇ అన్నివిధాల అణచివేతకు గురై తెలంగాణ వెనుకబాటుతనాన్ని వ్యతిరేకంగా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన టువంటి గొప్ప ఉద్యమకారుడు అని తన జీవితాన్ని మనందరం ఆదర్శప్రాయంగా తీసుకుని ముందుకు సాగాలని అందుకే వారికిఇవే మా ఘన నివాళులు. అర్పిస్తున్నాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు ఈ ఇంద్రసేనారెడ్డి ఎం పీ ఓ సురేష్ రెడ్డి సూపర్డెంట్ కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## 28వ డివిజన్లో వ్యాక్సినేషన్ వందశాతం



బాలాపూర్:సెప్టెంబర్27,ప్రజాపాలన ప్రతినిధి : కరోనా టీకా వేయించుకోవడం వల్ల ప్రతి ఒక్కరు మనోధైర్యంతో భరోసా కలుగుతుందని కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ కార్పొరేటర్ జిల్లెలా అరుణ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టీకా సెంటర్ ముఖ్య అతిథులుగా హాజరై మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సోమవారం మూడోరోజున ప్రజలందరికీ 100% వ్యాక్సినేషన్ ఇప్పించిమని అన్నారు. మంత్రి సభిత ఇంద్రా రెడ్డి ఆదేశాల మేరకు వ్యాక్సినేషన్ క్యాంప్ బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఎం సి అధికార సిబంది సహకారంతో అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మీ స్థానిక కార్పొరేటర్ కాలనీల ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నందుకు, వ్యాక్సినేషన్ ప్రతి కాలని వాసులకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్న వారికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కర్యక్రమం లో కాలనీ పెద్దలు మసున మోహన్ నారాయణ, బ్రమ్మానందం చారీ, యాదయ్య, నర్సింగ్ రావ్, సురేందర్రెడ్డి, సతీష్, తదితరులు పాలుగోన్నారు.

## వంద శాతం కోవిద్-19 వాక్సినేషన్



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండలంలోని నర్సాపురం గ్రామ పరిధిలో గల బాలాజీ రైస్ మిల్ లో 16 మంది బీహార్ రాష్ట్రం వారికి కరోనా వ్యాక్సిన్ మొదటి డోస్ ఇవ్వడం జరిగింది.అలాగే దుప్పల్లి సబ్ సెంటర్ 100 శాతం వాక్సినేషన్ పూర్తి అయినా సందర్భంగా డాక్టర్ సుమన్ కళ్యాణ్ హెల్త్ అసిస్టెంట్లు జె. సత్తయ్య,యన్.అనిత ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ సూపర్వైజర్ ప్రశాంత్, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో బోనకల్ మండలం



బోనకల్: ప్రజా పాలన ప్రతినిధి 27వ తేదీ సెప్టెంబ తుఫాన్ కారణంగా గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బోనకల్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వైరా –బోనకల్ ప్రధాన రహదారిపై పెద్ద బీరవల్లి వద్ద వాగు పొంగిపొర్లుతున్నడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై నాగులవంచ వద్ద వాగు ఉధృతం గా ప్రవహిస్తుండం తో పోలీసులు రాకపోకలను నియంత్రించారు .అలాగే మండలంలో ఉన్న ఆళ్ళపాడు రాయనపేట మధ్య ఉన్న వాగు, గోవిందపురం (ఏ) వద్ద చప్టా మీద నుంచి నీరు ప్రవహించడం ఇలా మండలం మొత్తం మీద అ వాగులు ,వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్లలోంచి బయటకు రావద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## గులాబ్‌పై అధికారులతో సమావేశం అయిన లింగాల



మధిర ప్రజా పాలన ప్రతినిధి 27 : సెప్టెంబర్ గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మధిర శివాలయం వద్ద ఉ న్న వైరా నది వరద ఉధృతిని పరిశీలించి, అనంతరం హనుమాన్ కాలనీ నీ పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మొదటిగా ఎమ్మార్వో కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్,సీఐ,టౌన్ రూరల్ ఎస్సైలు, ఎమ్మార్వో ఎండిఓ మున్సిపల్ కమిషనర్ లలో సమావేశమై వరద ఉధృతి ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకొని ఈరోజు కూడా వర్షం పడితే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం గాని వారి సౌకర్యాల ఏర్పాటు చేయడంలో గాని యంత్రాంగం అంతా సిద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని, ఇంకా ఏదైనా అవసరమైతే తెలియజేస్తే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారితో మాట్లాడి వారి సహాయ సహకారాలు కూడా తీసుకుకుందంమని అన్నారు

## మోదీ చేతుల మీదగా...ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్పులను ఈ కార్యక్రమం తీసుకు వస్తుందన్నారు. కాగా, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం–జేఏవై) మూడవ వార్షికోత్సవం రోజునే దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభమవుతుడటం విశేషమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.ప్రధానమంత్రి డిజిటల్ హెల్త్ మిషన్ కింద దేశంలోని పౌరులందరికీ హెల్త్ ఐడీ అందిస్తారు. హెల్త్ అకౌంట్‌గా కూడా ఇది ఉపయోగపడుతుంది. దీని ఆధారంగా ప్రతీ ఒక్కరి ఆరోగ్య సమాచారాన్ని అందులో పొందుపరుస్తారు. దీంతో ఎవరైనా భవిష్యత్తులో అనారోగ్యం బారిన పడి చికిత్స అందించాల్సి వచ్చినా, మెడిసిన్స్ తీసుకోవాల్సి వచ్చినా ఈ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఉపయోగపడుతుంది. ఏదైనా ఆసుపత్రికి వెళ్లినప్పుడు తమ హెల్త్ ఐడీ నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా ఆ రోగి పూర్తి ఆరోగ్య సమాచారం డాక్టర్లకు కనిపిస్తుంది. కొత్త పరీక్షలు చేయాల్సి వస్తే ఆ వివరాలను ఇందులో పొందుపరచాల్సి ఉంటుంది. "పౌరులు ఇక నుంచి ఒక క్లిక్‌తో హెల్త్ కేర్ సౌకర్యం పొందగలుగుతారు" అని పీఎంఓ ఆ ప్రకటనలో పేర్కొంది.

## భారత్ బంద్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు, వ్యక్తిగత ఎమెర్జెన్సీ పనులకు హాజరయ్యే వారికి బంద్ నుంచి మినహాయింపు ఇచ్చింది. స్వచ్ఛందంగా, శాంతియుతంగా బంద్ పాటించాలని కోరింది.కాగా, బంద్‌కు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించారు. పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ బంద్‌కు మద్దతు ప్రకటించారు. బీహార్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ భారత్ బంద్‌లో పాల్గొంటున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలు కూడా బంద్‌కు పూర్తి మద్దతు ప్రకటించాయి. నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటామని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

**ఉప్పల్ బస్‌డిపో వద్ద ధర్నాలో పాల్గొన్న రేవంత్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో భారత్ బంద్ కొనసాగుతోంది. భారత్ బంద్‌లో భాగంగా వరంగల్ హైవే ఉప్పల్ బస్ డిపో ముందు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అఖిలపక్షం ధర్నాలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, తమ్మినేని వీరభద్రం, అజీజ్ పాషా పాల్గొన్నారు. అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలు భారీగా ధర్నాకు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**హనుమకొండ బస్టాండ్ వద్ద ఉద్రిక్తత**

దేశ వ్యాప్తంగా భారత్ బంద్ జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా హనుమకొండ బస్టాండ్ దగ్గర వామపక్ష విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. బస్సులు బయటకు రాకుండా విద్యార్థులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## భారీ వర్షాలపై కేసీఆర్ సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే హైదరాబాద్, కొత్తగూడెం, వరంగల్ జిల్లాల్లో ఉన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, బ్రిడ్జిల వద్ద ప్రత్యేకంగా అధికారులను నియమించి పరిస్థితులను పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు.డీజీపీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్లతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలను ఆదేశించామని తెలిపారు. ఈ మేరకు పోలీస్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించామని చెప్పారు.ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్, డీజీపీతో పాటు రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ సునీల్ శర్మ, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కూడా పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులే మాకు బ్రాండ్ అంబాసిడర్లు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షాలపై ఫైర్

ఒకాయన నిరుద్యోగ గర్జన, మరొకరు మిలియన్ మార్చ్ చేస్తామని అంటారు. తెలంగాణ రాష్ట్రమే నీళ్లు, నిధులు, నియామకాల మీద ఏర్పడింది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో అసాధారణ అభివృద్ధి జరిగింది. సాగునీటి రంగంలో సాధించిన విజయాలను కేంద్రమంత్రులే ప్రశంసిస్తున్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నది అని ఆర్బీఐ, నీతి ఆయోగ్ నివేదికలు విడుదల చేసింది. ప్రపంచంలోని ఏ దేశమైనా, ఏ ప్రభుత్వమైనా.. 5 శాతం కంటే ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చే అవకాశం లేదు. మన జనాభా 4 కోట్లు అనుకుంటే.. ఒక రెండు శాతానికి మించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే అవకాశం లేదు. ప్రతి సంవత్సరం లక్షల మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు. వీరికి ఉ ద్యోగాలు ఇవ్వాలంటే ప్రయివేటు రంగంపైనే ఆధారపడాలి. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు ఆహ్వానించి ఉద్యోగాలు కల్పించాలి తప్ప వేరే దారి లేదు. తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో ప్రయివేటు రంగంలో పెట్టుబడులను ఆహ్వానించడం వల్లే పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని భావించి, టీఎస్ ఐపాస్ అనే పాలసీని తీసుకొచ్చారు అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## గుర్రం జాషువా జాతీయ విశిష్ట పురస్కారం అందుకున్న వెంకటరమణ




కరీంనగర్, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): హెూప్ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ వారు సామాజిక సేవ కార్యక్రమాల్లో విశిష్ట సేవలందించిన వారికీ గుర్రం జాషువా విశిష్ట జాతీయ అవార్డ్ ను రవీంద్ర భారతిలో ఆదివారం అందజేశారు. కరీంనగర్ కు చెందిన సామాజిక కార్యకర్త కముటం వెంకటరమణ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలైన రక్తదానం, అన్నదానం, అవయదానం, మొక్కల పెంపకం, మట్టి వినాయక విగ్రహాల వాడకం వంటి చైతన్యాన్ని పెంపోందించే కార్యక్రమాలను నిర్వహించినందుకుగాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికై అవార్డు అందుకోవడం జరిగింది.

## 126వ చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు





మల్లాపూర్, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ 126వ జయంతి సందర్భంగా మల్లాపూర్ మండలం తో పాటు పలు గ్రామాల్లో ఘనంగా ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఆదివారం రజక సంఘాలు నిర్వహించారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ 126వ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ ప్రతిమకు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అనంతరం కల్లూరి గురువయ్య అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజక సంఘం జిల్లా కార్యదర్శి గున్నాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు బండపల్లి నర్సయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గున్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి , వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం గొప్ప శుభదాయకమని అన్నారు. జనగామ జిల్లా పేరును చాకలి ఐలమ్మ జిల్లా గా పేరు మారుస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు మార్చలేదని త్వరగతిన ఐలమ్మ జిల్లా గా పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి జంబుక రమేష్, మల్లాపూర్ గ్రామ అధ్యక్షులు చింతల నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్రా శ్రీనివాస్ రెడ్డి, మండల కేంద్రంలో ఎంపిటిసి 2 మర్రిపెల్లి సత్తెమ్మ - మల్లయ్య, మండల బిజేపీ అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్, రజక సింహ సేన యూత్ సభ్యులు చంద్రగిరి ప్రమోద్, కల్లూరి నర్సయ్య, కదుర్కపు రాజేందర్, కాల్వ పోచయ్య, చందగిరి పెద్దిరాజం, సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ గౌడ్, క్యాతం సురేష్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బస్ డిపో వద్ద ధర్నాలో పాల్గొన్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అఖిలపక్ష నాయకులు



మేడిపల్లి, సెప్టెంబర్27 (ప్రజాపాలన ప్రతినిధి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలపక్ష పార్టీల పిలుపుమేరకు తలపెట్టిన భారత్ బంద్ లో భాగంగా ఉప్పల్ బస్ డిపో ముందు అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు ధర్నా లో పాల్గొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అఖిలపక్షం ధర్నాలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, తమ్మినేని వీరభద్రం, అజీజ్ పాషా, తోటకూర జంగయ్య యాదవ్, టిడిపి నాయకులు అశోక్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి, బోరంపేట కృష్ణ, తెల్కల మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి ,గిరిబాబు ,తౌఫిక్ ,సుర్వి మురళి గౌడ్, జలీల్ పశ, కాలేరు నవీన్ ,రఫీక్ ,ప్రకాష్ రెడ్డి ,కొంపల్లి బాలరాజ్ ,బాకారం లక్ష్మణ్ ,అరుణ్ (యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు) సుధాకర్ శెట్టి ,శ్రీనివాస్ యాదవ్ ,లూకాస్ ,సుధాకర్ ,సురేష్ ,అలీం ,అఖిల పక్షం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో పసంద్ గ్రాండ్ మల్టీ కుసైన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం



మేడిపల్లి, సెప్టెంబర్27 (ప్రజాపాలన ప్రతినిధి) హబ్సిగూడ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 8లో ఏర్పాటు చేసిన పసంద్ గ్రాండ్ మల్టీ కుసైన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. బిర్యానీ ప్రియులకు రుచి,నాణ్యమైన బిర్యాని అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పసంద్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు కల్వకుంట్ల రాజేశ్వరరావు , శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, మహేష్ ,నాగరాజు, టీఆర్ఎస్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, బద్దం భాస్కర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి , హమాలి శీనన్న, హబ్సిగూడ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి వి చారి, కంచర్ల సోమిరెడ్డి ,దాచేపల్లి శ్రీధర్, కొంగల శ్రీధర్ ,నందికంటి శివ, రవి నాయక్ ,లింగ నాయక్, నాయక్, సూరం శంకర్, అక్బర్, అద్వైత్ రెడ్డి, పుట్టా కృష్ణ, చందు ,మహబూబి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ లో 20వ ర్యాంక్ సాధించిన శ్రీజను సత్కరించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



మేడిపల్లి, సెప్టెంబర్27 (ప్రజాపాలన ప్రతినిధి) చిల్కానగర్ డివిజన్ పరిధిలోని మహారాజా ఎంక్లేవ్ కాలనీకి చెందిన డాక్టర్ పొడిశెట్టి శ్రీజ ఆలిండియా సివిల్స్ లో 20వ ర్యాంక్ సాధించిన సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ శ్రీజ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీజను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అతి సామాన్యమైన కుటుంబానికి చెందిన పొడిషెట్టీ శ్రీనివాస్, కీర్తి లత చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ పిల్లల చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి డాక్టర్ శ్రీజను ప్రోత్సహించి అత్యున్నత స్థానమైన కలెక్టర్ స్థాయిని సాధించడానికి కృషి చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వీబీ నర్సింహ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, గుమ్మకొండ వేణుగోపాల్ రెడ్డి, బింగి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి

### డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, సెప్టెంబర్27 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ డివిజన్లోని భవాని నగర్ కాలనీలో డ్రైనేజ్ మరియు పలు సమస్యలను పరిశీలించారు. ఇక్కడ నెలకొన్న సమస్యలపై డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్‌పై ప్రత్యేక కార్యక్రమం




హైదరాబాదు 27 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్-19 కరోనా మహమ్మారి బారినుండి ప్రజలును కాపాడుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో బాగంగా ప్రతి ప్రభుత్వ దవాఖానా పరిధిలోని అన్ని గ్రామాలు వార్డులు, ఆవాసాలు, తాండాలలో వైద్య సిబ్బంది తిరిగి 18 సంవత్సరాల పైబడిన వారందరికి కోవిడ్ టీకాలను వేయడం జరుగుతుంది. జనగాం జిల్లా పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు ఆవాసాలు, తాండాలలో 100 శాతం అర్హులు కోవిడ్ టీకాను తీసుకోవడం జరిగిందన్నారు. కంబాల కుంట తాండ, హట్యా తాండ, జటోత్ తాండ, నల్లిగాని తాండా మరియు తీగారం మొదలగు గ్రామాలలో 100 శాతం కోవిడ్ టీకాను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



హైదరాబాదు 27 సెప్టెంబర్ ప్రజాపాలన: మాల ఉప కులాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య.సోమవారం నాడు జగిత్యాల జిల్లా లోని దేవిశ్రీ గార్డెన్ నందు జగిత్యాల జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి అధ్యక్షతన మాల మాల ఉప కులాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య మాట్లాడుతూ మాలలు రాజ్యాధికారం వైపు పయనించాలన్నారు. మరియు ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్లు ఎత్తి వేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చెన్నయ్య తీవ్రంగా మండిపడ్డారు. పెరిగిన జనాభా దామాషా ప్రకారం 16 శాతం నుండి 35 శాతానికి పెంచాలన్నారు. అదే విధంగా బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 2016 -17, 2017-18, 2019-20, 2020-21, యాక్షన్ ప్లాన్ లో సెలెక్ట్ అయిన లబ్ధిదారులకు ప్రభుత్వం అకౌంట్లో సబ్సిడీ డబ్బులను వేయకపోగా వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ను దళిత బందుకు ఉపయోగిస్తే సహించేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మేదరి శ్రీహరి మాట్లాడుతూ కేజీ టు పీజీ తక్షణమే అమలు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ కమిటీలు వేసి మాలలను చైతన్యపరిచి సంగం బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి , నియోజకవర్గ ఇన్చార్జి కోడి పల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి కంటే అంజయ్య జగిత్యాల మండలం మహిళా అధ్యక్షురాలు అటుకుల సులోచన నాయకులు పోతుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## THE CATHOLIC CO-OPERATIVE URBAN BANK LTD.

Amruthavani, 50 Sebastian Road, Secunderabad - 500003,
Ph : 040- 27702129, 27702130, Email: catholicbank@gmail.com

### BALANCE SHEET AS ON 31ST MARCH 2021

| As on 31.03.2020 | Sch. No | CAPITAL & LIABILITIES | As on 31.03.2021 | As on 31.03.2020 | Sch. No | PROPERTY & ASSETS | As on 31.03.2021 |
|---|---|---|---|---|---|---|---|
| | | CAPITAL | | 19,73,012.00 | 9 | Cash in Hand | 29,41,872.00 |
| | | Authorised Capital:- | | 4,51,13,680.19 | 10 | Balances With Other Banks | 6,28,28,332.33 |
| **5,00,00,000.00** | 1 | a)1,00,000 Shares of Rs.100 each | **5,00,00,000.00** | 4,70,08,250.00 | 11 | Money At Call and Short Notice/ Investment | 4,70,08,250.00 |
| 84,47,800.00 | | b) Issued and Subscribed Share Capital | 1,00,08,200.00 | 13,39,95,360.00 | 12 | Loans & Advances | 18,02,11,347.00 |
| 3,83,67,800.20 | 2 | Reserve Fund And Other Reserves | 3,99,04,716.04 | 17,19,480.00 | 13 | Interest Receivable on Investments | 18,31,809.00 |
| 18,11,71,911.03 | 3 | Deposits and Other Accounts | 24,43,96,322.19 | 26,48,355.00 | 14 | Fixed Assets | 23,30,216.00 |
| 39,48,937.00 | 4 | Overdue Interest Reserve | 55,89,936.00 | 39,48,937.00 | 15 | Interest Receivable on Loans and Advances | 55,89,936.00 |
| 7,07,852.00 | 5 | Interest Payable | 7,75,819.00 | 12,89,678.18 | 16 | Other Assets | 14,70,951.10 |
| 25,23,294.30 | 6 | Other Liabilities | 13,00,896.00 | 2,20,41,499.26 | 16 | Branch Adjustments | 5,51,66,503.57 |
| 2,20,41,499.26 | 6 | Branch Adjustments | 5,51,66,503.57 | | | | |
| 0 | 7 | Borrowings from other Banks | 0 | | | | |
| **25,29,157.84** | 8 | Net Profit /Surplus | **22,36,824.20** | | | | |
| **25,97,38,251.63** | | **TOTAL** | **35,93,79,217.00** | **25,97,38,251.63** | | **TOTAL** | **35,93,79,217.00** |

### PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2021

| As on 31.03.2020 | Sch No | EXPENDITURE | As on 31.03.2021 | As on 31.03.2020 | Sch. No | INCOME | As on 31.03.2021 |
|---|---|---|---|---|---|---|---|
| 1,31,56,948.00 | 18 | Interest on Deposits & Borrowings | 1,58,84,894.00 | 2,15,50,265.78 | 30 | Interest & Discount | 2,49,91,423.49 |
| 35,05,339.00 | 19 | Salaries, Allowances & PF | 33,45,921.00 | 2,09,636.00 | 31 | Commission, Exchange & Brokerages | 34,986.10 |
| 0 | 20 | Directors & Local Committee, Members Fees | 0 | 5,91,095.55 | 32 | Other Receipts | 7,76,897.71 |
| 17,55,438.00 | 21 | Rent, Rates, Taxes, Insurance, Lighting, etc., | 16,08,474.00 | 29,90,402.00 | | N P A Provisions Released | 0 |
| 50,633.24 | 22 | Postage, Telegrams & Telephone Charges | 36,355.40 | | | | |
| 2,90,500.00 | 23 | Audit Fees | 2,30,400.00 | | | | |
| 3,61,218.00 | 24 | Depreciation & Repairs to Property | 3,00,748.72 | | | | |
| 1,44,119.40 | 25 | Stationery, Printing ,& Advertisement etc., | 1,85,779.10 | | | | |
| 53,452.00 | 26 | Amortization of Premium on Govt. Securities | 53,452.00 | | | | |
| 10,10,390.00 | 27 | Income Tax | 6,50,000.00 | | | | |
| 0 | 28 | Provisions for N P As | 42,039.00 | | | | |
| 24,84,203.85 | 29 | Other Expenditure | 12,28,419.68 | | | | |
| **25,29,157.84** | | Profit for the year | **22,36,824.20** | | | | |
| **2,53,41,399.33** | | **TOTAL** | **2,58,03,307.30** | **2,53,41,399.33** | | **TOTAL** | **2,58,03,307.30** |

### AUDITOR'S REPORT

To
The Members of
The Catholic Co-Operative Urban Bank Limited

**Report on the Financial Statements**

We have audited the accompanying financial statements of **M/s.The Catholic Co-Operative Urban Bank Limited** which comprise the Balance Sheet as at March 31, 2021 and the Statement of Profit and Loss, for the year then ended and summary of significant accounting policies and other explanatory information.

**Management's Responsibility for the Financial Statements**

Management of the Bank is responsible for the preparation of these financial statements that give a true and fair view of the financial position, financial performance of the Bank in accordance with the banking regulation act, complying the Reserve Bank of India guidelines from time to time. This responsibility includes the design, implementation and maintenance of internal control relevant to the preparation and fair presentation of the financial statements that are free from material mis-statements whether due to fraud or error.

**Auditor's Responsibility**

Our responsibility is to express an opinion on these financial statements based on our audit.

We conducted our audit in accordance with the Standards on Auditing issued by the Institute of Chartered Accountants of India. Those Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free from material misstatement.

An audit involves performing procedures to obtain audit evidence about the amounts and the disclosures in the financial statements. The procedures selected depend on the auditor's judgment, including the assessment of the risks of material misstatement of the financial statements, whether due to fraud or error. In making those risk assessments, the auditor considers internal financial control relevant to the Entity's preparation and fair presentation of the financial statements in order to design audit procedures that are appropriate in the circumstances. An audit also includes evaluating the appropriateness of the accounting policies used and the reasonableness of the accounting estimates made by the management, as well as evaluating the overall presentation of the financial statements.

We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our audit opinion on the financial statements.

**Opinion**: In our opinion and to the best of our information and according to the explanations given to us, the financial statement give a true and fair view in conformity with the accounting principles generally accepted in India, of the state of affairs of the Bank as at March 31, 2020, and its Profit for the year ended on that date

**Report on Other Legal and Regulatory Requirements**

1. The Balance sheet and Profit and Loss Account have been drawn up in accordance with Section 29 of the Banking Regulation Act, 1949.
2. Subject to the limitations of the audit indicated in paragraph 3 to 5 above and qualifications contained in Audit Memorandum attached hereto, we report that
a) We have obtained all the information and explanations which to the best of our knowledge and belief, were necessary for the purposes of our audit and have found them to be satisfactory.
b) The transactions of the Bank, which have come to our notice have been within the powers of the Bank.
3. We further report that
a) The Balance Sheet and Profit and Loss account dealt with by this report are in agreement with the books of account and returns.
b) In our opinion, proper books of account as required by law have been kept by the Bank so far as it appears from our examination of those books;

**Sd/- Y.Mohan Reddy** Chairman | **Sd/- B.Anthaiah** Vice- Chairman | **For A.R.Murthy & Co.** Chartered Accountants | **Sd/- P.Bala Showry** Director | **Sd/- Dr.K Rajasekhara Prasad** Chief Executive Officer | **Sd/-CA. A.R.Ramachandra Murthy** Proprietor (Membership No. 028480) (FRN No.: 02203S)

**Place : Secunderabad**
**Date : 16.07.2021**

# ప్రజాపాలన

## సంపాదకీయం

**మంగళవారం 28, సెప్టెంబరు 2021**

## అమ్మకానికి మీడియా, దుర్భరంగా మనుగడ..!

కరోనా నేపథ్యంలో సంప్రదాయ మీడియా... మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా వుందని 'వైర్' పత్రిక వ్యవస్థాపకులలో ఒకరైన ఎం.కె.వేణు ఇటీవల పతాక కథనం రాశారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కష్టనష్టాలలో మునిగి పాలకులకు సన్నిహితులైన కార్పొరేట్ల గుప్పిట్లోకి పోతున్నాయని ఆయన ఉదాహరణలతో సహా చెప్పారు. లేదంటే పైకి చెప్పని సబ్సిడీదాతలు వాటిని నడిపిస్తున్నారు. దేశంలో మీడియాను మోడియాగా మారుస్తున్నారనే కథనాలు, కల్పిత వార్తల కలవరం, టీఆర్పి స్కామ్‌లలో అరెస్టులు, సుప్రీం కోర్టు దాకా వెళ్లగా మీడియా సంస్థలపై దాడులు మరోవైపు సాగుతుండగా ఈ పరిణామ క్రమం ఆందోళనే కలిగిస్తుంది. ఇదే సమయంలో సోషల్ మీడియా డిజిటల్ మీడియా విస్తరించడం, అందులోనూ అధిక భాగం అధికార పార్టీల స్పాన్సర్డ్ తరహాలో నడుస్తుండగా ప్రత్యామ్నాయ ప్రజాశక్తుల ప్రయత్నాలు కూడా చూస్తున్నాం. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలోనే సోషల్ మీడియాను తనకు వ్యతిరేకంగా వాడుతున్నారని ట్రంప్ ఆరోపణలు చేయడం, మోడీ సర్కార్ కూడా తమ మంత్రుల ట్వీట్లను తొలగించారని తగాదా పెట్టుకోవడం, పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ సంస్థల ప్రతినిధులు రావడానికి నిరాకరించడం చూశాం. ఎ.పి లో ఎల్లో మీడియా, బ్లూ మీడియా ఆరోపణలు, తెలంగాణలో మీడియా కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదనే ఫిర్యాదులు వింటున్నాం. అయితే రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శ చేసే కొన్ని మీడియా శక్తులు బిజెపి విషయంలో గప్‌చుప్‌గా వుండటం, లేదంటే నామకార్థంగా సరిపెట్టడం ఇంకో వాస్తవం. వీరంతా కూడా పాలక పార్టీల మధ్య గిరిటీలు కొట్టడం తప్ప ప్రజా ఉద్యమాలు, ప్రజాస్వామిక లౌకిక విలువల వంటి అంశాలను పక్కకు ఉపేక్షించడమూ జరుగుతోంది. ఈ మధ్యలో పత్రికలు, చానళ్ల సిబ్బంది జీవితాలు తలకిందులు కావడం మరో కఠోర వాస్తవం. వామపక్ష పత్రికలు మాత్రమే సమరశీల ఉద్యమాలను బలపరుస్తూ సమతుల్యంగా వుండే ప్రయత్నం చేస్తున్నా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

**పడిపోయిన ఆదాయాలు, సాంకేతిక మార్పులు**

దేశంలో అత్యగ్ర స్థానాన వుండే 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రచురణకర్త బెన్నెట్ కాల్మన్ కంపెనీతో సహా సంక్షోభంలో చిక్కాయి. 'టైమ్స్' సర్క్యులేషన్ 2020లో సగానికి సగం తగ్గి తర్వాత కొద్దిగా కోలుకుంది. ఏడాదికి ఏడు వేల కోట్ల వ్యాపారం జరిగినా గతానికి చేరుకునే అవకాశం ఎక్కడా లేదట. దక్షిణ భారతంలో ప్రతిష్టాత్మకమైన 'హిందూ', ఉత్తరాదిన 'హిందూస్తాన్ టైమ్స్' వంటివి కూడా దెబ్బతిన్నాయి. ఇదంతా కేవలం కరోనా కారణంగానే కాదు. కరోనా పత్రికల క్షీణతను వేగిరపర్చిందే గాని ఏకైక కారణం కాదు. మొదట టీవీ ఛానళ్లు తర్వాత డిజిటల్ మీడియా తెచ్చిన సాంకేతిక మార్పులు ఇందుకు ప్రధాన కారణం. ఇప్పుడు యువతలో నలభై శాతం మొబైల్ ఫోన్లలో లాప్‌టాప్‌లలో తప్ప పత్రికలు పట్టుకుని చదవడానికి ఇష్టపడటం లేదని రాయిటర్స్ సర్వేలో తేలింది. కరోనా వల్ల పంపిణీ నిలిచిపోవడం దీన్ని అలవాటు చేసింది. ఉధృతి తగ్గాక పంపిణీ పున:ప్రారంభమైనా పాత పరిస్థితి రాలేదు. పశ్చిమ దేశాల్లో పత్రికల వ్యాప్తి తర్వాత కొన్ని దశాబ్దాలకు టీవీలు వచ్చాయి. కాని ఇండియాలో డెబ్బయ్యవ దశకానికి అటూ ఇటుగా పత్రికలు టీవీలు కూడా విస్తరించాయి. 2000 సంవత్సరం మొదటి దశాబ్దంలో కూడా భారీగానే పెట్టుబడులు పెట్టారు. అంతర్జాతీయంగా అప్పటికే పత్రికలు మూతపడే ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్ర ప్రదేశ్‌లో విభజన ఉద్యమం మీడియానూ ప్రభావితం చేసింది. 2014 ఎన్నికల తర్వాత ఈ మార్పులన్నీ ఒక కొలిక్కి వచ్చాయి.

**మోడీ సర్కారు దాడులు, ఒత్తిళ్లు**

మోడీ ప్రభుత్వం కొద్ది కాలంలోనే మీడియా స్వేచ్ఛపై దాడులు చేయడం, హేతువాద రచయితలు, సంపాదకులపై ప్రజాపక్ష మేధావులపై దాడులు పెంచడం, ఆర్ణబ్ గోస్వామి వంటివారిని ఆకాశానికెత్తడం ప్రగతిశీల, మధ్యేవాద మీడియాకు విఘాతంగా పరిణమించింది. వాటిపై నేరుగా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఇ.డి ని, ఆదాయపు పన్ను శాఖను ఉసిగొల్పి నిబంధనలు మార్చి ఆంక్షలతో వేధించడం పెరిగింది. ఎన్.డి టి.వి, వైర్, న్యూస్ స్కాన్ వంటి వాటిపై దాడులను ఇందుకు ఉదాహరణలుగా చూడొచ్చు. అసలు ప్రధాని ఏడేళ్లలో ఒక్కసారి కూడా పూర్తి స్థాయి మీడియా సమావేశం జరపకపోవడం తూష్ణీభావాన్ని వెల్లడించింది. రాష్ట్రాలలో పాలకులు చాలామంది అదే వరవడిని అమలు చేశారు. ఎడిటర్లుగా యాంకర్లుగా తాము చెప్పినవారిని పెట్టి తమకు అనుకూలంగా కథనాలు ఇవ్వకపోతే ప్రసారాలు, ప్రకటనలు నిలిపివేయడం పరిపాటిగా మారింది. మామూలుగానే పాలక వర్గాలలో ఎవరో ఒకరికి కొమ్ముకాసే అలవాటు, అవసరం వున్న మీడియాధిపతులు వారి వెనక రాజకీయార్థిక శక్తులు స్వంత ఎజెండాలను మరింత బలంగా రుద్దడమూ పెరిగింది.

**డిజిటల్ మొగ్గుకు వెనక...**

మీడియా సంస్థలకు పాఠకులు లేదా ప్రేక్షకుల ద్వారా వచ్చే ఆదాయం పరిమితం. అడ్వర్టయిజ్‌మెంట్లు అతి కీలక ఆర్థిక వనరు. అందులోనూ ఎఫ్.ఎం.సి.జి లు (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్) యాడ్స్, ప్రభుత్వాల ప్రకటనలు ముఖ్యం. దేశంలో రాజకీయ విభజన తీవ్రమైన తర్వాత వ్యాపార ప్రకటనల ఆదాయం దారుణంగా పడిపోయింది. కరోనాలో యాడ్స్ చాలా కాలం నిలిచిపోవడమే గాక నలభై శాతం రేటు తగ్గించారు. చేతికి పట్టనన్ని పేజీలు వేసిన పత్రికలు ఇప్పుడు పలచగా వస్తున్నాయి. వాటి లోని ఉద్యోగులను ఊచకోత కోశాయి. అన్నీ బాగుంటేనే వార్తా ఛానళ్లకు పత్రికలకు యాడ్ ఆదాయంలో ఎనిమిది శాతం మాత్రమే వస్తుంది. అధిక భాగం వినోదపు ఛానళ్లకు వెళుతుంది. డిజిటల్ మీడియా చౌకగా అందుబాటు లోకి రావడమే గాక తమ చెప్పుచేతల్లో వుంటుంది గనక యాడ్స్ అటు మళ్లుతున్నాయి. పత్రికల సర్క్యులేషన్, టీవీల రేటింగుల కన్నా డిజిటల్ మీడియాలో వీక్షకుల సంఖ్య పారదర్శకంగా వుంటుందని అడ్వర్టయిజర్లు అంటున్నారు. అన్ని చానళ్లకూ డిజిటల్ విభాగాలు ఆదాయవనరుగా మారాయి. వాటి ప్రసారాలు కూడా అందుకు తగినట్టే మలచబడుతున్నాయి. ఈ ఆదాయంపై కమిషన్ గూగుల్, యూ ట్యూబ్, ట్విట్లర్ వంటి వాటికి ఎక్కువగా పోతుంది. వాటిలోనే వార్తలు కథనాలు చూడటం ఒకవైపు, యాడ్స్ కూడా అటు వైపు మరలాయి. సినిమాలు కూడా ఓటిటి పేరిట నెట్ ఫ్లిక్స్ అమెజాన్ వంటి వాటిలో ప్రసారమవుతుండటంతో సినిమా థియేటర్ల ప్రాభవం కొడిగట్టింది.

వీటన్నిటి ఫలితంగా పత్రికలు ఎడిషన్లు మూసివేయడం, ఇతరులకు ఇవ్వడం, వెబ్ లోకి మారడం జరిగిపోతున్నది. జీ నెట్‌వర్క్‌తో సహా అమ్మకానికి పెట్టబడుతున్నాయి. లోలోపల అమ్ముడుపోయిన సంస్థలు మరెన్నో. అందుకు నిరాకరించేవాటి పైనా ఒత్తిళ్లు. ఎన్‌డి టి.వి ని అదానీ కొన్నట్టు ప్రచారం జరిగి, దాని వాటాల రేట్లు కూడా విపరీతంగా పెరిగాయి. అయితే అదేమీ జరగలేదని ఆ సంస్థ అధినేతలైన ప్రణరు రారు, రాధికా రారు ప్రకటించారు. న్యూస్‌క్లిక్‌ను లేనిపోని దాడులతో లొంగదీసుకోవాలని ప్రయత్నించి సాధ్యం కాకపోవడంతో ఇప్పుడు ఏదో సర్వే నాటకం నడిపిస్తున్నారు. అంబానీకి తెలుగులో అతి పెద్ద మీడియా గ్రూపుతో సహా దేశవ్యాపితంగా చాలా సమాచార సామ్రాజ్యం వుంది. బిర్లాలు అంతకు ముందే రంగంలో వున్నారు. ఇప్పుడు అదానీ గ్రూపు కాలూనడంతో మీడియాలో కార్పొరేట్ పట్టు మరింత బిగుస్తుంది. ట్విటర్ వంటివి కూడా లాభాల కోసం ఆయా దేశాల పాలకవర్గాలతో ఎలాగూ అవగాహనకు వస్తాయి. డీమానిటైజేషన్ నుంచి ఇప్పటి మానిటైజేషన్ వరకూ లోతుపాతులు విప్పి చెప్పకపోగా సానుకూలంగా చిత్రించడం, జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రజాస్వామిక భావజాలానికి వ్యతిరేకంగా కథనాలు ఈ క్రమంలో మరింత పెరుగుతున్నాయి. కనుకనే మీడియా స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామిక వాణిని వినిపించే కర్తవ్యం ఇంకా కష్టతరమవుతుంది.



## కవిత్వానికే దిక్సూచి

# 'గుర్రం జాషువా'

**(నేడు మహాకవి,నవయుగ కవి, కవి చక్రవర్తి ,కవి కోకిల కవితా విశారద, కళా ప్రపూర్ణ,పద్మభూషణ్ 'గుర్రం జాషువా ' 126 జయంతి సందర్భంగా.)**

ప్రణయ కవిత్వం వీరవిహారం చేస్తున్న కాలంలో
ఆకాశంలో వెన్నెలపై
విరహా కవిత్వం రస కవిత్వం రాసుకుంటూ
శభాష్ శభాష్ అంటూ
కవిత్వాన్ని వారే పొగుడుకుంటూ
సంబరాలు జరుపుకుంటున్నప్పుడు
కవిత్వానికి దళితబతుకుల్ని చూపించిన కవి
గుడిశేల బతుకుల ఆకలి కేకల కవిత్వమై
కులం నాల్గుపడగల విషం చిమ్ముతున్నప్పుడు
కులకోరలు పీకే కవిత్వమే రాసాడు

'గబ్బిలమై 'దళితబతుకుల కావ్యామై
డప్పుల దరువు మోగించాడు
కవులకు కనువిప్పు కలిగేలా
'శారద'లు లేచిపోయేలా
కవిత్వ తుఫానై చేలారేగాడు
కవుల కవిత్వ తూకం వేసి
కవిత్వం చదివితే
ఛీ ఛీ సరస్వతి అంటు పడిందని
అంటరాని కన్నీటి బోట్ల సలసల కాగే
కన్నీరు కవితలే రాసాడు ' జాషువా '
అడుగడుగునా అవమానాలు ఎదురిస్తూ
దళితకవిత్వానికే దిక్సూచిలా
కవి కోకిలాల కవితలు రాసాడు 'గుర్రం జాషువా'.

**తంగిరాల సోని**

# 'బకాయిలను ఎగ్గొట్టేందుకు సరికొత్త దారి'




బ్యాంకుల ముఖ్యంగా ప్రభుత్వ బ్యాంకుల పద్దుల పుస్తకాలను 'ప్రక్షాళన' చేయడానికి మోడీ ప్రభుత్వం మరో ప్రణాళికను రచించింది. రూ.2 లక్షల కోట్ల రుణాలను పారు బకాయిలుగా పేర్కొంటూ బ్యాంకులు వాటిని వదిలించుకోవడంలో సాయపడుతోంది. ఇందుకోసం రెండు సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో మొదటిది, 'నేషనల్ అసెట్ రీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్' (ఎన్.ఎ.ఆర్.సి.ఎల్) లేదా వాడుక భాషలో చెప్పాలంటే 'బ్యాడ్ బ్యాంక్'. ఈ బ్యాంకులకు చెందిన నిష్ఫలమైన ఆస్తులను (బ్యాడ్ అసెట్లు) స్వాధీనం చేసుకుంటుంది. ఇక రెండవది ఇండియన్ డెట్ రిజల్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఐడిఆర్‌సిఎల్). ఈ ఆస్తుల నిర్వహణా బాధ్యతలను చూస్తూ, బ్యాంకులకు బకాయి వున్న మొత్తాల్లో కొంతైనా రికవరీ చేసేందుకు గాను సాధ్యమైనంత మంచి ధరకు ఆ ఆస్తులను విక్రయించడానికి చూస్తుంది. ఈ సంస్థకు అవసరమైన నిపుణుల సాయం కూడా అందిస్తారు. పెద్ద మొత్తాలుగా వున్న పారుబకాయిల సమస్యను పరిష్కరించేందుకు ఇదొక వినూత్నమైన పద్ధతిగా ప్రభుత్వం తీసుకువచ్చింది. తన స్వంత విధానాలు సృష్టించిన సంక్షోభాన్ని చెరిపివేసేందుకు ప్రభుత్వం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

వాస్తవానికి బడా వ్యాపార సంస్థలకు పెద్ద మొత్తంలో అవాంఛనీయమైన బదిలీలు జరిపేందుకు ఒక సాధనంగా బ్యాంకింగ్ వ్యవస్థను ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది. అందువల్ల భారతదేశంలో పారుబకాయిల సమస్య చాలా తీవ్రంగా వుంది. వీటిలో చాలా భాగం అనుకూలమైన కార్పొరేట్లకు పెద్ద మొత్తాల్లో ఇచ్చిన రుణాలే. వాటిని రుణ గ్రహీతలు తిరిగి చెల్లించరాదని భావిస్తారు. పైగా ఇలా రుణాలు చెల్లించలేకపోవడానికి ఊహించని రీతిలో నష్టాలు వచ్చాయంటూ బహిరంగంగా సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ చాలా కేసుల్లో, బ్యాంకులు చట్టబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు రాక నిస్సహాయంగా వుండిపోతే, మరోపక్క ప్రమోటర్లు మరింత సంపన్నులై తప్పించుకుంటున్నారనడానికి చాలా స్పష్టమైన సాక్ష్యాధారాలు వున్నాయి. రుణాలు చెల్లించలేకపోయిన కంపెనీల నుండి గానీ వారి ప్రమోటర్ల నుండి గానీ వారిచ్చిన హామీ పత్రాల ఆధారంగానే డబ్బును వసూలు చేసిన సందర్భాలు చాలా తక్కువ. ఆ ఆస్తులను కొనుగోలు చేసే వారు దొరకడంపైన లేదా వాటిని మొత్తంగా విక్రయించడంపైనే ఈ రికవరీ ఆధారపడి వుండడమనేది ఆందోళన కలిగించే అంశంగా వుంది. చాలా కేసుల్లో ఈ క్రమం స్తంభించిపోతోంది. మరికొన్ని కేసుల్లో చాలా సంవత్సరాలు పడుతోంది. ఒకవేళ విక్రయించినా నిరాశాజనకమైన రీతిలో చాలా తక్కువ మొత్తం వస్తోంది.

ఈ చెల్లింపుల అధ్యాయాన్ని ముగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కనిపిస్తోంది. మరింత పెద్ద నష్టాలను సూచించేలా, ఎంత ధర వస్తే అంతకే ఈ బ్యాడ్ అసెట్‌లను విక్రయించేందుకు బ్యాంకులను నెట్టివేయడానికే కొత్తగా బ్యాడ్ బ్యాంక్ వ్యవస్థ రూపొందించబడింది. మొదటి దశలో, రూ.90 వేల కోట్ల వరకు గల చెడ్డ రుణాలను ఎన్.ఎ.ఆర్.సి.ఎల్ కి బదిలీ చేసినపుడు, నష్టాలు లెక్కించబడినందున బ్యాంకులు తమకు ఎంత వస్తే అంతే తీసుకోవడానికి సుముఖంగా వుంటాయి. ఆ తర్వాత, వ్యక్తిగత రుణాలను విక్రయించే రాయితీపై చర్చించాల్సి వుంటుంది. ఆ రాయితీ విలువలో 15 శాతాన్ని బ్యాంక్ నగదుగా పొందుతుంది. ఆస్తుల అమ్మకం పూర్తయిన తర్వాత మిగిలిన 85 శాతాన్ని సెక్యూరిటీ రసీదుల రూపంలో ఉపయోగించుకోవాల్సి వుంటుంది.

ఇక రెండవ దశలో, రూ.లక్ష కోట్లకు పైగా వున్నవాటిని విక్రయించేలా బ్యాంకులను ఒప్పించేందుకు ప్రభుత్వం ఒక హామీని ప్రతిపాదించింది. అదేంటంటే ముందుగా రుణాల మొత్తాలకు, వాస్తవంగా ఆస్తులను విక్రయించిన మొత్తాలకు మధ్యగల తేడాను భర్తీ చేస్తామన్నదే ఆ హామీ. ముందుగా చర్చించుకున్న రాయితీలను ప్రతిబింబించే ధరలకే సెక్యూరిటీ రసీదులను ఉపయోగించుకోవాల్సి వుంటుంది. స్పష్టంగా లేనటువంటి ఏవో కొన్ని గణాంకాలను ప్రాతిపదికగా చేసుకుని ఈ హామీ లేదా గ్యారంటీ కింద రూ.30,600 కోట్ల మేరకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిజాయితీతో కూడినట్లయితే, బ్యాంకులు డిమాండ్ చేసి, మెరుగైన ధరను పొందగలుగుతాయి. తక్కువ మొత్తాల్లోనే నష్టపోతాయి. ఈ గ్యారంటీని దృష్టిలో పెట్టుకుంటే సెక్యూరిటీ రసీదులను పారు బకాయిలు కలిగిన చెడ్డ ఆస్తులుగా వ్యవహరించరాదు. వాటికి సదుపాయం కల్పించాల్సిన అవసరం లేదు కాబట్టి బ్యాంకులు పాక్షికంగా తాత్కాలిక పరిహారాన్ని పొందుతాయి. అయితే, రుణాల కోసం నిర్దేశించిన ధరను మార్కెట్ ధృవీకరించకపోతే ప్రభుత్వం ఇచ్చిన హామీలు లేదా గ్యారంటీలు అమల్లోకి వస్తాయి.

ఒకవేళ బ్యాంక్ నష్టాలను భరించినా తిరిగి పెట్టుబడులను కూడా సమకూర్చకపోతే, అప్పుడు అసలైన ప్రమాదం వుంటుంది. సామాన్యుడైన డిపాజిటర్ బడా వ్యాపార సంస్థలకు బదిలీ చేసిన మొత్తాల మేరకు నష్టాల భారాన్ని భరించాల్సి వుంటుంది. ఒకవేళ ప్రభుత్వం తన హామీల ద్వారా ఈ నష్టాలను భర్తీ చేసినట్లైతే, పన్ను చెల్లింపుదారుడు, సామాన్య పౌరుడు ఆ ప్రభుత్వ వ్యయం తాలుకూ ప్రయోజనాన్ని కోల్పోతారు.

మొత్తానికి, ఏ రకంగా చూసినా కూడా పారు బకాయిలు, వాటిని ఎదుర్కొనే పథకాలు...అన్నీ కూడా ఇతరులను పణంగా పెట్టి...కొద్ది కార్పొరేట్ సంస్థలకు సంపదను బదలాయింపు చేసే మార్గాలే తప్ప మరొకటి కాదు.

## టిఆర్ఎస్ మండల యువత అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

బోనకల్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతిని ధి: మండల టిఆర్ఎస్ యువత అధ్యక్ష కార్యద ర్శులు కన్నీటి సురేష్,షేక్ నజీర్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని నియమింప చేసినందుకు రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు చింత నిప్పు చైతన్య, మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు కు అభినందలు తెలియజేస్తూ మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలం లో యువతని టిఆర్ఎస్ కమల్ రాజు సైన్యంగా తయారుచేసి తెలంగాణ లో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేస్తాం అని కేటీఆర్ యువతకు పార్టీలో అధిక ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల అభివృద్ధి చెందుతుందనివారు అన్నారు. అదేవిధంగా జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర మార్గదర్శనంలో నడుస్తామని అన్నారు. మాకు ఈ పదవులు రావటానికి కృషిచేసిన మండల అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగు నాగేశ్వరరావుతో పాటు ఇతర టిఆర్ఎస్ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## పాదయాత్రలో బండి సంజయ్ కు పలువురు దేవుని ప్రసాదం



బాలాపూర్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి:పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని దేవ దేవుని విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదం అందజేసిన పలువురు నేతలు. బాలాపూర్ గణేశ్ లడ్డూ ప్రసాదాన్ని భాజపా సీనియర్ నాయకుడు మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, అదేవిధంగా కార్పొరేషన్ 16 వ డివిజన్ లో నున్న గణనాథుని లడ్డు ప్రసాదం కూడా పలువురు నేతలు కలిసి ప్రజా సంగ్రామ యాత్రలో అడుగులో అడుగై ముందుకు వెళుతున్న సందర్భంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్ద లింగాపూర్ లో మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొప్పు భాష లతో పాటు కార్పొరేషన్ ఎస్సీ మోర్చాఅధ్యక్షుడు గుండె నాగార్జున బాబు కలిసి తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కు ఆ మహా గణపతి లడ్డు లను బహుమానంగా అందజేశారు. పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ.. సంజయ్ పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీశ్కెలం, కొప్పుల శ్రీనివాస్, గైక్వాడ్ అశ్వంత్ బాబు, కొండల్ గౌడ్, లాలం కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడం సరి కాదు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సోమవారం శాంతి యుతంగా బంద్ నిర్వహిస్తున్న అఖిల పక్ష పార్టీల నాయకుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నామని,వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ మూడు చట్టాలు రైతులకు వ్యతిరేకంగా ఉన్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయకుండా వ్యతిరేకంగా పని చేస్తున్నాయన్నారు. అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా శాంతి యుతంగా భారత్ బంద్ నిర్వహిస్తూ ఉద్యమ కారులను నాయకులను పోలీస్ లు బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి అక్రమ అరెస్ట్ లు చేయటం సరైన పద్ధతి కాదని, ప్రజలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసేంత వరకు ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. వెంటనే వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు చర్యలు తీసుకోవాలని, రైతులను ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని లేదంటే భారీ ఎత్తున ఉద్యమాలు తప్పవని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్,27 ( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ106వ జయంతి గణంగా నిర్వహించారు కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఆర్ఐ భూమేశ్, జూనియర్ అసిస్టెంట్ శంషాద్దీన్ విఆర్ఓ లు రాకేష్ ,నర్సయ్య సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా తరంగిణి ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేత



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలో సోమవారం మంచిర్యాల మహిళా తరంగిణి (మమత ) ఆధ్వర్యం లో దివ్యాంగులకు నెలకు సరిపడా నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా మమత సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు మమత మహిళా సభ్యులు ఎప్పుడు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మమత అధ్యక్షురాలు గంప వాణి ప్రియ, ప్రధాన కార్యదర్శి కోమరి చంద్రకళ , అడ్వైజర్ భాగ్యలక్ష్మి , సత్యప్రియ, జోష్న , చంద్రదత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి: చెన్నయ్య



హైదరాబాద్ సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: పెరిగిన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ను 35 శాతానికి పెంచాలన్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. అదేవిధంగా బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఉదయం నిజామాబాద్ జిల్లాలో అంబేద్కర్ భవనంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిట్టి మోహన్ రావు అధ్యక్షతన మాలల ఆత్మీయ సమ్మేళన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి రాష్ట్ర హంస అధ్యక్షులు అంగరీ ప్రదీప్ మరియు నగర మేయర్ నీతు కిరణ్ శేఖర్ కేంద్ర గిడ్డంగుల సంస్థ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి పరిమి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య మాట్లాడుతూ మాలలు రాజ్యాధికారం వైపు పయనించాలన్నారు. ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్లు ఎత్తి వేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చెన్నయ్య తీవ్రంగా మండిపడ్డారు. పెరిగిన జనాభా దామాషా ప్రకారం 16 శాతం నుండి 35 శాతానికి పెంచాలని అదేవిధంగా బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుని పదవి మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ 2016 -17, 2017-18, 2019- 20, 2020-21 యాక్షన్ ప్లాన్ లో సెలెక్ట్ అయిన లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం సబ్సిడీ డబ్బులను జమ చేయకపోగా వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ ను దళిత బంధుకు ఉపయోగిస్తే సహించేది లేదన్నారు. హంస రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేజీ టు పీజీ తక్షణమే అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ సొమ్ము ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చిట్టేటి మోహన్ రావు మాట్లాడుతూ పులాంగ్ క్రాస్ రోడ్ లో అంబేద్కర్ గారి 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దళితులకు ఒక ఎకరం స్థలం కేటాయించి ఒక కళ్యాణ మండపం ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే మరియు నగర మేయర్ నీతూ కిరణ్ శేఖర్ కోరినారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు శేఖర్, బీజేపీ కార్యవర్గ సభ్యులు నాయుడు ప్రకాష్, నూడ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ ,ఏఎంసి చైర్మన్ అర్చన సూర్య క్రాంతి,సిటీ బ్యాంక్ డైరెక్టర్ ఓరకంటి లింగన్న, సీనియర్ పాత్రికేయుడు ఎడ్ల సంజీవ్ ,సుమన్, మరియు మండల జిల్లా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# జిల్లాలో బంద్ విజయవంతం



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విద్యార్థి సంఘాలు

## రాస్తారోకో నిర్వహించిన తపాలాపూర్ రైతులు

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రజాపాలన :జిల్లా లో భారత్ బంద్ కు మిశ్రమ స్పందన లభించింది. దుఖానాలు , కిరాణా కోట్లు , చిన్న వ్యాపార సంస్థలు స్వచ్చందంగా మూసివేసి భారత్ బందు కు మద్దతు నిచ్చారు.జిల్లా నలుమూలల్లో బందు ప్రబావం పాక్షికంగా కనిపించింది. ఆర్టీసీ బస్సు లు యదావిదిగా నడిచాయి. కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 'భారత్ బంద్' పాటించాలని 40 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఇచ్చిన పిలుపునకు జిల్లా లో కాంగ్రెస్ సహా పలు విపక్షాలు మద్దతు ప్రకటించగా సోమవారం రైతులతో కలిసి కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీ, వామపక్షాలు, బీఎస్పీ, తెదేపా తదితర పార్టీలు , విద్యార్థి సంఘాలు బంద్ లో పాల్గొని నిరసన తెలిపాయి . ఇప్పటివరకు 11 విడతలుగా జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి, రైతు సంఘాలకు మధ్య ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఐక్య విద్యార్థి సంఘాలు. జిల్లా కేంద్రంలో భారత్ బంద్ కు మద్దతుగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో బందు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ,. ప్రధానంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ , కేంద్రం కు మద్దతు గా నిలిచిన రాష్ట్ర వైఖరిని వ్యతిరేకిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట రాజేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోహర్, పిడిఎస్యు జిల్లెల శ్రీకాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా పూర్ రైతులు రాస్తారోకో కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 'భారత్ బంద్' పాటించాలని 40 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఇచ్చిన పిలుపునకు జన్నారం మండలం తపాలా పూర్ గ్రామ రైతులు బందులో పాల్గొన్నారు. తపాలా పూర్ చెక్ పోస్ట్ వద్ద రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. దీంతో గంట సేపు వాహనాలు నిలిచిపోయాయి.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో భారత్ బంద్ నిరసనలు



వికారాబాద్ బ్యూరో సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: అఖిలపక్షం ఆధ్వర్యంలో భారత్ బంద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. సోమవారం జిల్లా పరిధిలోని వికారాబాద్ తాండూర్ కొడంగల్ పరిగి నియోజకవర్గాలలో ఉదయం 5 గంటల ప్రాంతంలో వివిధ బస్ డిపోల ముందు ధర్నా నిర్వహించారు. బస్ డిపోల నుండి ఇ బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. ఒక వైపు గులాబీ తుఫాన్ ప్రభావం, మరోవైపు అఖిలపక్షం నిరసన పర్వాలు నియోజకవర్గాలలో మిన్నంటాయి. పట్టణ కేంద్రాలలోని వ్యాపార సముదాయాలను మూసివేయిస్తూ నిరసన చేపట్టారు. పరిగి పట్టణ కేంద్రంలో పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆర్టీసీ బస్సులో కూర్చొని టిఫిన్ చేస్తూ నిరసన చేపట్టి నూతన ఒరవడిని సృష్టించారు. పట్టణ రహదారులలో ర్యాలీ నిర్వహిస్తూ దిగ్బంధం చేసి దుకాణ సముదాయాలు మూసివేయించారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అతిథి గృహం నుండి ఆలంపల్లి వరకు అఖిలపక్షం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థసుధాకర్ రెడ్డి, సిపిఎం కార్యదర్శి మల్లేశం, న్యూడెమోక్రసీ అధ్యక్షుడు మహేందర్, కెవిపిఎస్ కార్యదర్శి ఆర్.మహిపాల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు విక్రయించడం అధర్మమని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో 101 హామీలు ఇచ్చి సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలు జరిగితే అక్కడ సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపిస్తున్నాడని ఎద్దేవా చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల దృష్టితోనే దళిత బందును ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. జిల్లాలో అఖిలపక్షం బంద్ భారత్ బంద్ పిలుపు ఇచ్చిన దృష్ట్యా జిల్లా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాశారు. అఖిలపక్షం చేపట్టిన భారత్ బంద్ పాక్షికంగా జరగడం విశేషం బంద్ ప్రభావం ప్రజల పై మాత్రం చూపలేదు. ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ టిడిపి సిపిఐ సిపిఎం ఎస్పి బి ఎస్ పి తదితర విపక్షాలు పాల్గొన్నాయి.

## కొండ బాపూజి జయంతి వేడుకలు



బాలాపూర్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు సేవ చేసిన కొండ బాపూజి ఎందరికో ఆదర్శం అని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కొండా బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేయర్, డిప్యూటీ మేయర్ లతో పాటు కార్పొరేటర్లు, కార్పొరేషన్ వివిధ శాఖ అధికారులు కొండ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.... స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణా రాష్ట్ర తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి నిజామ్ రజకర్లకు వ్యతిరేకంగా యుద్ధం చేసిన పోరటయోధుడు అని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా మంత్రిగా ప్రజలకు సేవ చేసిన కొండ బాపూజీ, ప్రజల్లో ఆయన ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, లిక్కి మమతా కృష్ణ రెడ్డి, డీఈఈ అశోక్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, ఆర్వో చంద్ర శేఖర్ రెడ్డి, కార్యలయ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతికి నివాళులర్పించిన ఎస్పీ సింధూశర్మ



జగిత్యాల, సెప్టెంబర్, 27 ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 106 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి వేసి ఎస్పీ సింధూశర్మ నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, కొండ లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ కె. సురేష్ కుమార్, ఆర్ఐ వామనమూర్తి, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, డిపిఓ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్లూరు విద్యార్థి ఒగ్గు వైష్ణవికి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి

**పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్**



వికారాబాద్ బ్యూరో 27 సెప్టెంబర్ ప్రజాపాలన : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఒగ్గు వైష్ణవికి తృతీయ స్థానం లభించిందని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలను నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి రేణుక దేవి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంస పత్రాన్ని అందుకోవడం విశేషమని కొనియాడారు. వార్డు మెంబర్ ఒగ్గు నర్సింలు మనమరాలు ఒగ్గు వైష్ణవి అని అన్నారు. విద్యార్థి ఎదుగుదలకు పట్లూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిరల ప్రోత్సాహం అనిర్వచనీయం. విద్యార్థి ఒగ్గు వైష్ణవి మాట్లాడుతూ నా చదువు విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని గుర్తు చేశారు. వివిధ రంగాలలో పోటీపడి నెగ్గటానికి సమయోచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్ దేవర దేశి ఇందిరా సహకారం ప్రోత్సాహం మరువలేనివని కొనియాడారు.



# బంధు విజయవంతం

ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం లో నేడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత్ బంద్ లో భాగంగా మంచాల మండలం బండ లేమూర్ గ్రామంలో సిపిఎం కాంగ్రెస్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పొచమోని కృష్ణ. పల్లె వీరయ్య వట్టి వెంకటేష్, జాపాల సుదర్శన్. జోగు శ్రీనివాస్, కిషన్ నాయక్, మల్లేష్, జంగయ్య,సీఐటీయూ నాయకులు జగన్, కాంగ్రెస్ నాయకులు ఎమ్ పి టి సి మధుసూదన్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ నాయక్, కొట్టం సత్యం, కిషన్ నాయక్, జనార్ధన్, ముని, శివ తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేట్ తెరాస డివిజన్ ప్రెసిడెంట్‌గా హనుమంతరావు

అమీర్ పేట్(ప్రజాపాలన ప్రతినిధి) :విధేయతకే పట్టం కట్టారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అమీర్ పేట్ డివిజన్ అధ్యక్ష పదవికి సీనియర్ నాయకుడు హనుమంతరావును ప్రకటించారు. యువ నాయకుడు సంతోష్ కుమార్ ను ప్రధాన కార్యదర్శి పదవి వరించింది. సీనియర్ కు అధ్యక్ష పదవి,యువకుడికి ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం ద్వారా మంత్రి అందరికీ న్యాయం చేశారని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంతోష్ కుమార్ మాజీ కార్పొరేటర్ కుమారుడిగానే కాకుండా డివిజన్ లో క్రియాశీలక నాయకుడిగా,ఏ సమస్యకైనా త్వరగా స్పందించి పరిష్కరిస్తారని పేరు పొందారు.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## ఎంపీఆర్ అవార్డుకు ఎంపికైన మధిర ఉపాధ్యాయులు



మధిర సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: విద్యా రంగం, సేవా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఖమ్మంకు చెందిన ఎంపీఆర్ ట్రస్ట్ వారు పెందుర్తి మధుసూదన్ రావు స్మారక అవార్డులను మధిరకు చెందిన ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, చేడే శ్రీనివాస్, మేడేపల్లి శ్రీనివాసరావులకు అందించటం జరిగిందని ఆ సంస్థ నిర్వాహకులు నరేంద్ర స్వరూప్, దసరథ్ లు ఒక ప్రకటనలో తెలిపారు.కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో పాఠశాల విద్యార్థులకు ప్రజలకు హోమియో మందులు, మాస్క్ లుఉచితంగా పంపిణీ చేసినందుకుగాను సంక్రాంతి శ్రీనివాసరావుకుబీ కరోనా సమయంలో ఆన్లైన్ చదువులకు దూరమౌతున్న విద్యార్థులకు దాతల సహాయంతో చరవాణిలు అందిస్తూ, పేద ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిత్యావసర సరుకులు అందించినందుకు గాను చేడే శ్రీనివాస్ కుబీ కరోనా సమయంలో తమ పాఠశాల విద్యార్థులతో పాటు మండలంలోని ఇతర పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిమిత్తం ఉచిత ఆన్లైన్ సేవలు అందిస్తూ వారు ప్రతిభా కళాశాలలకు ఎంపికయ్యేలా కృషి చేయడమే కాకుండా ప్రతి ఆదివారం హోమియో హాస్పిటల్ నందు వాలంటీర్ గా సేవలు అందించినందుకు గాను మేడేపల్లి శ్రీనివాసరావు లు ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపార ఈ సందర్భంగా మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల కోసం శ్రమించే ఉపాధ్యాయులకు అవార్డ్స్ రావడం అభినందనీయం అని తెలుపుతూ, ఇలా సేవలు అందించే ఉపాధ్యాయులను ఎంపిక చేసిన ఎంపీఆర్ట్రస్ట్ వారికి ధన్యవాదములు తెలియజేసారు.

## మంద కృష్ణమాదిగను పరామర్శించిన బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



బోనకల్లు సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి:ఎస్సీ వర్గీకరణ అమలు చేసే బాధ్యతగా కేంద్ర పెద్దలను కలుసుకొనుటకు ఢిల్లీ వెళ్లిన మంద కృష్ణమాదిగ ఢిల్లీ హోటల్లో ప్రమాదశావత్తు జారీ కిందపడి కాలికి గాయం కావడం జరిగింది. ఢిల్లీలో వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించగా నెల రోజులు అనంతరం హైదరాబాద్ లో తన స్వగృహం చేరుకున్నారు ఈ సమాచారం తెలుసుకొని ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల నాయకులు హైదరాబాద్ లో క్రిష్ణమాదిగ ఇంటికెళ్ళి పరామర్శించి అన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి అనంతరం క్రిష్ణమాదిగతో మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు మరియు కోట్లాది మంది బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రేమాభిమానాలతో త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోట హనుమంతరావుమాదిగ అధికార ప్రతినిధి తోటపల్లి చిన్నసైదులు జిల్లా సీనియర్ నాయకులు మొండితోక అఫ్జల్, తాటికొండ వెంకటరత్నం, ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు చిలక నాగరాజు, తోటపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి భూపతి, మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి,సాల్మన్ రాజ్ మాదిగ పాల్గన్నారు.

## ఉపాధ్యాయ మిత్రునికి సన్మానం



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి : మండల కేంద్రంలో సోమవారం శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల వలిగొండలో చదువుకున్నా 1995-96 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన మా చిన్న నాటి మిత్రులు ఆలకుంట శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ,ప్రస్తుతం సుంకిశాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం 2021ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మా మిత్రుడు ఎన్నికైనందున అతనితో ఉన్న అనుబంధాన్ని,గత అనుభూతులను పంచుకుని సంతోషంగా శాలువా, పూలమాలతో సన్మానించనైనది. అనంతరం తనతో చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్న మిత్రులు విచ్చేసి ఇలా సన్మానం చేసినందుకు మిత్రుల అభిమానానికి ఆలకుంట శ్రీనివాస్ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మా బ్యాచ్ కు సంబంధిన మిత్రులు వలిగొండ గ్రామ ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి,కొంపల్లి విజయకుమార్,ఎక్కలదేవి మల్లేశం,యార శ్రీశైలం,బొడ్డుపల్లీ కృష్ణ, బుంగమట్ల సుధాకర్, బండి రమేష్,మల్ల నాగులు,ఏమ్మే రమేష్,మల్గ బీరప్ప,మంగ శ్రీను,శర్వా చారీ,చెరుకు అంజయ్య,పలుసం వెంకటేష్,బొడిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా వైద్య రత్న పురస్కారం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలోని నాశబోయిన నరసింహ(నాన)కు జాతీయ వైద్య రత్న పురస్కారం వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తున్న కవి,రచయిత నాశబోయిన నరసింహ(నాన)"గుర్రం జాషువా జాతీయ వైద్యరత్న"పురస్కారం అందుకున్నారు. హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన గుర్రం జాషువా జాతీయ స్థాయి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ కవి,గాయకుడు,ఏమ్మెల్సీ గోరేటి వెంకన్న,ప్రముఖ కవి,సీనియర్ జర్నలిస్ట్ కళారత్న బిక్కి కృష్ణ,ఆంధ్రప్రభ ఎడిటర్ వై.ఎస్.ఆర్.శర్మ,మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తులు బూర్గుల మధుసూదన్,సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ మొదలైన ప్రముఖుల చేతుల మీదుగా నరసింహకు'జాతీయ వైద్యరత్న అవార్డు ప్రదానం చేసి మెమెంటో,శాలువాతో ఘనంగా సన్మానించారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన నాశబోయిన నరసింహ వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య పర్యవేక్షకులుగా క్షేత్రస్థాయిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో గ్రామీణ ప్రజలను చైతన్యపరచడం,హోం క్వారంటైన్ లో వున్న కరోనా రోగులకు సేవలందించడం,కరోనా వ్యాక్సినేషన్ ద్వారా వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వివిధ వైద్యారోగ్య విశిష్ట సేవలకు గుర్తింపుగా,ప్రవృత్తి పరంగా సమాజ హితం కాంక్షించే సామాజిక చైతన్య రచనలకు గాను హోప్ స్వచ్ఛంద సేవా సమితి,సింధు ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు దైద వెంకన్న తనకు ఈపురస్కారం ప్రదానం చేసినట్లు చెప్పారు.మరో వైపు జాతీయ వైద్యరత్న అవార్డు అందుకోవడం పట్ల వైద్యారోగ్యశాఖ సహోద్యోగులు,సాహితీ మిత్రులు,బంధువులు ఆయనను అభినందించారు.

## మహిళా తరంగిణి ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేత




మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలో సోమవారం మంచిర్యాల మహిళా తరంగిణి (మమత ) ఆధ్వర్యం లో దివ్యాంగులకు నెలకు సరిపడా నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా మమత సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు మమత మహిళా సభ్యులు ఎప్పుడు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మమత అధ్యక్షురాలు గంప వాణి ప్రియ, ప్రధాన కార్యదర్శి కోమరి చంద్రకళ , అడ్వైజర్ భాగ్యలక్ష్మి , సత్యప్రియ, జోష్న , చంద్రదత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో తెనుగోళ్ల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ నివాళులు



మధిర సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబతెనుగోళ్ల సంక్షేమం అధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపూజీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూనిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలోన ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969, 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు. సెప్టెంబర్ 21, 2012 నాడు 97 సంవత్సరాల వయస్సులో హైదరాబాదులో మరణించాడు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి: జడ్పీ చైర్మన్



మధిర సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ మధిర నియోజవర్గ పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో గా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సూచించారు జిల్లా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించడం జరిగింది.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం



మధిర సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకిస్తూ అఖిల పక్షం ఇచ్చిన పిలుపు మేరకు మధిరలో కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డిమండల కాంగ్రెవైయస్సార్ర్వఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చెయ్యాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను విరమించి కోవాలని,జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించాలని,సిపియస్ ను రద్దు చెయ్యాలని మధిర నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల .కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పార్టీ నాయకుల్ను కిషోర్ దా రా బాలరాజు చక్రి చెన్నారెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

## కడియం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎర్రుపాలెం లో భారత్ బంద్



ఎరుపాలెం, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకిస్తూ అఖిల పక్షం ఇచ్చిన పిలుపు మేరకు ఎర్రుపాలెం లో కాంగ్రెస్ సొసైటీ చైర్మన్ కడియం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎర్రుపాలెం లో బంద్ ను నిర్వహించారు... ఈ సందర్భంగా మధిర నియెజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడేటి బాబూరావు, నంద్రు జనార్దన్, మాట్లాడుతూ..రైతు వ్యతిరేక నూతన వ్యవసాయ చట్టాలనురద్దు చెయ్యాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను విరమించి కోవాలని,జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించాలని,సిపియస్ ను రద్దు చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ గూడేటి మోహన్ రావు, నంద్రు రాజా, నంద్రు సురేష్, సీపీఎం నాయకులు సగ్గుర్తి సంగయ్య, కోటి సుబ్బారెడ్డి, బసవయ్య తదితరులు పాల్గొన్నారు...

## నోటు పుస్తకాల వితరణ



బోనకల్లు సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబల్ బోనకల్లు మండలం లోని నారాయణపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల కు ,పాఠశాల ఫౌండేషన్ అమెరికా వారు 10000 రూపాయల విలువైన నోటుపుస్తకాలు ను అందించారు. ఈ నోటు పుస్తకాలు ను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదివారం అందించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించిన పాఠశాల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. పాఠశాల ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు నోటుపుస్తకాలు ను పాఠశాల ఫౌండేషన్ అమెరికా ద్వారా అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండేషన్ భాద్యులు కళ్యాణపు సాంబశివరావు, మాధినేని నరసింహా రావు, వాసిరెడ్డి రా%శీ%మ్మోహన్ రావు, వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్ పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు గోసు శ్రీనివాస్, వాసంశెట్టి అంజయ్య పాల్గొన్నారు

# రైతులను విస్మరిస్తే సహించం: అఖిలపక్ష పార్టీల హెచ్చరిక

బోనకల్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి :కేంద్రంప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, అహర్నిశలు కష్టించి పని చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నను విస్మరిస్తే సహించబోమని అఖిలపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని బీజేపీ ఏతర పార్టీల ఆధ్వర్యంలో జరిగిన భారత్ బంద్ బోనకల్ మండలంలో విజయవంతమైంది. మండల కేంద్రంలోని చిరు వ్యాపారస్తులు రైతులకు అండగా బంద్ కు మద్దతుగా నిలిచి తమ వ్యాపారాలను, షాపులను మూసివేశారు. జోరు వర్షం లో కూడా సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్,టీడీపీ ఇతర పార్టీల కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకుని ర్యాలీగా మండల కేంద్రంలో తిరిగారు . ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రైతులను విస్మరిస్తే సహించేది లేదని మోడీ పతనం ఈ భారత్ బంద్ నుండే ప్రారంభమైందని అన్నారు. గతంలో పెట్రోల్ రేట్లు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పుడు గగ్గోలు పెట్టినా బిజెపి నాయకులు ఇప్పుడు మాత్రం అబద్ధాల ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. భారత్ బంద్ కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఎన్నడూ లేని విధంగా వ్యతిరేక ప్రచారాలు చేస్తూ అబాసుపాలు అయ్యారని వారు అభిప్రాయపడ్డారు. వ్యవసాయ చట్టాలు అమలు అయితే దేశంలో రైతు అనేవాడు ఉండడని , కేవలం కార్పొరేట్ బానిసలుగా ఈ దేశం మారిపోయే ప్రమాదం ఉందన్నారు. మన పొలాన్ని మన ప్రమేయం లేకుండానే, మనకి తెలియకుండానే లీజుకు ఇచ్చే పరిస్థితి నెలకొంటుందని కనుక



రైతులందరూ కలిసి ముక్తకంఠంతో ఈ చట్టాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు,డీసీసీ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, జడ్పిటిసి మోదు సుధీర్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, యూటిఎఫ్ నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బోనకల్ గ్రామ సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాస రావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు భద్రు నాయక్, పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి: సిపిఎం



బోనకల్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27వ తేదీన అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్ సందర్భంగా రావినూతల ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను రావినూతల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుగులోతు పంతులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని రైతాంగ నల్ల చట్టాలను రద్దు చేయాలని ,ప్రైవేటీకరణను విడనాడాలని కార్మికులకు న్యాయం చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసైన్డ్ భూములకు సైతం పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ శాఖ కార్యదర్శి మందా వీరభద్రం, 2వ శాఖ కార్యదర్శి కొంగర భూషయ్య, ఎస్కే అబ్దుల్, యర్రగాని నాగేశ్వరరావు, మరీదు వెంకటేశ్వర్లు, బోయినపల్లి నాగేశ్వరరావు, మరీదు వెంకటేష్,లావురి వెంకటేశ్వర్లు బోయినపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్ లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



బాలాపూర్:సెప్టెంబర్27,ప్రజాపాలన ప్రతినిది : దశలవారీగా అభివృద్ధి పనులు జరుగుతాయని కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. మీర్ పేట్ నగరపాలక సంస్థ లో 38 వ డివిజన్ కార్పొరేటర్ పద్మ నరసింహ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ డ్రైనేజ్ అభివృద్ధి కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... దశల వారీగా ప్రతి కాలనీ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ రామ్ చందర్, టిఆర్ఎస్ నాయకులు బండి నాగేష్ , టీ. నరసింహారెడ్డి, బిజెపి కార్యకర్తలు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడ లో సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ బూడిద రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి. ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 106వ జయంతి ఉత్సవాలు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.
అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.
మొత్తం లక్షా పదివేల రూపాయల చెక్కులు
1. కొంగరి శ్రీ చరణ్. 28000
2. నరకుడి రేణుక. 22000
3. పో రెడ్డి మహేందర్ రెడ్డి. 18000
4 మంత్రి నరసింహ. 14000
5. షేక్ మునీర్. 14000
6. గడ్డి శివకుమార్. 14000

అనంతరం ఎనిమిదో వార్డ్ ఆరు లక్షల వ్యయంతో వార్డులో సిసి రోడ్డు పనులను సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మరియు పాలకవర్గం ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహా రెడ్డి వార్డు సభ్యులు శ్రీనివాస్, పద్మమ్మ, శశిరేఖ, మహేందర్, కో ఆప్షన్ సభ్యులు గోపాల్, మరియు తెరాస నాయకులు బోసు పెల్లి విరేష్ కుమార్, బి వెంకటేష్ యాదవ్ , నర్కుడి శ్రీనివాస్, బి మహేందర్, బి కర్ణాకర్, ఎం వెంకటేష్, కె శ్రీకాంత్, శేఖర్, బి వెంకటేష్, కే ప్రశాంత్, కార్యదర్శి రిషిక నేత కారోబార్ నరసింహ్మా పాల్గొన్నారు.

# బంధు సంపూర్ణం



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం హయత్ నగర్ అఖిలపక్షం ఆధ్వర్యంలోడిపో ముందు బందు నిర్వహించారు. భారత్ బంద్ లో భాగంగా కాంగ్రెస్ సిపిఎం సిపిఐ తెలుగుదేశం కలిసి సోమవారం ఉదయం 5:00 ల కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ డిపో ముందు బైటాయించి ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకులు చిలుక మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ. పెరుగుతున్న ధరలకు నిరసనగాదేశవ్యాప్తంగా అఖిలపక్ష ఆందోళనకు నడుం బిగించాయి డిపోల ముందు రాస్తారోకోలు నిర్వహించారు పోలీసులు అడ్డుకొని నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి మీర్ పెట్ పోలీస్ స్టేషన్ కి పోలీసులు తరలించారు.

## కొండయ్య కు జాతీయ పర్యావరణ మిత్ర విశిష్ట సేవా పుర్ స్కారంనో ప్లాస్టిక్: వస్త్ర సంచులపై ప్రచారంగుర్రం జాషువా పేరిట రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం



మధిర, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ సామాజిక సేవకుడు మధిర ఆశ మిత్ర శ్రీ లంకా కొండయ్యకు అదివారం రాత్రి హైద్రాబాద్ రవీంద్ర భారతి లో ప్రముఖ పేరుగాంచిన హెూప్ స్వచ్ఛందసంస్థ సింధు ఆర్ట్స్ అకాడమీ సూర్యాపేట జిల్లా వారిచే జాతీయ కవి కోకిల గుర్రం జాషువా 126వ జయంతి సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారినీ మేధావులు చేత ఎంపిక చేసి జాతీయ అవార్డుల ప్రధానంలో భాగంగా ఖమ్మం జిల్లా నుండి పర్యా వరణ పరిరక్షణకు కొండయ్య కు ప్రముఖ వాగ్గేయ కారుడు కవి రచయిత శ్రీ గోరేటి వెంకన్న ప్రముఖ ఆంధ్రప్రభ ఎడిటర్ వైస్సార్ శర్మ మల్కాజి గిరి సెషన్ కోర్ట్ జెడ్జి శ్రీ బూర్గుల మధుసుధన్ రావు, ప్రముఖ సినీ రచయిత దైవజ్ఞ శర్మ, ప్రముక కవి బిక్కి కృష్ణ, టీవీ ఆర్టిస్ట్ కోవిధ సహృదయ ఫౌండేషన్ డైరెక్టర్ అనూహ్య రెడ్డి, సూర్యపేట గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,హెూప్ స్వచ్ఛందా సంస్థ మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ %ఎఎస్టుు% వెంకన్న చేతులు మీదుగా రవీంద్ర భారతిలో ప్రశంసాపత్రం మెమెూంటో, దుస్సాలువా లిజాతీయ పర్యావరణ మిత్ర విశిష్ట సేవా పురస్కారంలి లభించింది. అతను ఎంచుకున్నది సంఘ సేవా సామజిక రుగ్మాతల పై తనదైన శైలిలో వివిధ జానపధ కళా రూపాల ద్వారా జన సమూహంలో చొచ్చుకొని పోయి స్వచ్చందంగా ప్రజలను చైతన్య పరిచి జన జాగృతి కీ కృషి చేయటం ఆయన అభి మతం. వృత్తి రీత్యా తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున హెల్త్ సూపర్ వైజర్ గా విస్తృత ము గా సమగ్ర ఆరోగ్య సేవలు అందిస్తూ మరో వైపు కాళీ సమయాలు సెలవు దినాలు మరియు రాత్రి పూట గ్రామ ల్లో స్వచంధంగా చిన్న చిన్న కళా జాతలు ఏర్పాటు చేసి సామజిక రుగ్మతలు పై ప్రజలకు అవగాహన చేస్తుంటారు. ఇందులో భాగంగా నో ప్లాస్టిక్ పేరిట ప్లాస్టిక్ వస్తువులు నిషేధం, వస్త్ర సంచులు తయారీ ప్రచారం, మొక్కలు పెంపకం. ఈ సందర్భంగా లంకా కొండయ్య మాట్లాడుతూ నా సేవలు గుర్తింపు ఇచ్చిన హెూప్ స్వచ్ఛందసంస్థ మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ కమిటీ వారికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డు పొందిన కొండయ్యను ఖమ్మం జిల్లా మరియు మధిర నియెజక వర్గ ప్రాంత ప్రముఖులు రాజకీయ నాయుకులు వ్యాపారస్తులు ఆర్యవైశ్య నాయకులు విద్యా వేత్తలు రైతు సోదరులు ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘ నాయకులు కళా సంస్థ స్వచ్ఛంద సంస్థలు నాయకులు మహిళా సంఘాల నాయకులు బందు మిత్రులు ప్రజా ప్రతినిధులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మండల అధికారులు కొండయ్యకు పత్రికా ముఖంగా అభినందనలు తెలియపరిచినారు. నాకు ఈ అవార్డు రావటం పట్ల మధిర ప్రజలు సహకారం మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారం ఎంతో మరువ లేనిది అని కొండయ్య తెలియజేస్తున్నారు.

## అసంపూర్తి వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలి:ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 27 సెప్టెంబర్ ప్రజాపాలన : అసంపూర్తి వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి రసమయి బాలకిషన్ దృష్టికి తెచ్చారు. ధారూర్ స్టేషన్ దోర్నాల మధ్యలో గల వంతెన నిర్మానికి 4, 5 సంవత్సరాల క్రితమే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 30 శాతం కూడా పనులు కొనసాగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇంతకు ముందే సంబంధిత మంత్రి దృష్టికి తెచ్చానని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి పూర్తి చేయిస్తారా లేదా మరో కాంట్రాక్టర్కు అప్పగిస్తారా అని శాసన సభలో ప్రశ్నించారు. వికారాబాద్ మండలంలోని పులుసుమామిడి, సిద్దు లూరులలో మంజూరైన వంతెనల నిర్మాణాలు స్లాబ్ వరకు వచ్చాయని ఉద్ఘాటించారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ధారూర్ నుండి తాండూర్ వెళ్లే రహదారిలో గల పెద్దేముల్ మార్గంలో నాగసముందర్ దగ్గర తాత్కాలిక వంతెన వర్షం వచ్చినప్పుడల్లా కొట్టుకొనిపోతుందని విచారం వ్యక్తం చేశారు. రాకపోకలు పూర్తిగా స్తంభిస్తున్నాయని వివరించారు. నాగసముందర్ దగ్గర కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి రసమయి బాలకిషన్ స్పందిస్తూ అసంపూర్తి వంతెనలను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. నాగసముందర్ దగ్గర కొత్త వంతెన నిర్మాణం చేపట్టుటకు పరిశీలిస్తామని పేర్కొన్నారు.

## వెల్గటూర్ లో బంద్ విజయవంతం



వెల్గటూర్, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలంలో భారత్ బంద్ విజయవంతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన భారత్ బంద్ పిలుపు మేరకు వెల్గటూర్ మండలంలో వ్యాపార వాణిజ్య పాఠశాలలు హెూటల్లు స్వచ్ఛందంగా మూసి వేసి బంద్ చేశారు. బందులో పాల్గొన్న వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ శ్రేణులనలచె ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించిన వెల్గటూర్ ఎస్.ఐ శంకర్ నాయక్ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండాటి సందీప్ రెడ్డి, సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల రాములు,బందెల ఉదయ్,మెరుగు నరేష్,గండ్ర శ్రీకాంత్ రావు,ఉప సర్పంచ్ సింగతి వెంకటస్వామి,పోలోజు శ్రీనివాస్, పుదరి రమేష్,ధావుల శశి,గుమ్ముల వెంకటేష్,అనుమాల శ్రీను, నల్ల తిరుపతి, బైరం లచ్చి రెడ్డి, వడకపురం రవి,మ్యాకల పోషయ్య,గంగయ్య,మహేందర్ రెడ్డి,సుర రాజేశం,కోడి రాజు,ప్రభాకర్, గుండ సాయి,మన్నే జితేందర్,సురేష్,మహేష్,గాజుల రాజేష్,గాజుల శ్రీకాంత్,బిసగోని హరీష్,సంఘ తిరుపతి, శ్రీరాములు గంగయ్య, గురువయ్య పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో ఉన్నారు.

## గొట్టిముక్కల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేత

### సర్వోదయ మిత్రమండలి ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నె కార్తీక్



వికారాబాద్ బ్యూరో 27 సెప్టెంబర్ ప్రజాపాలన : గొట్టిముక్కల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేశామని సర్వోదయ మిత్రమండలి ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నె కార్తీక్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ పెరల్స్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ వారి సహకారంతో సర్వోదయ మిత్రమండలి ట్రస్ట్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరోనా మహమ్మారి కారణంగా చాలా కాలం తర్వాత పాఠశాలలు పునః ప్రారంభమైనందుకు హర్షించదగిన విషయమని కొనియాడారు. ఇన్నాళ్ళు ఆన్లైన్ తరగతులతో కుస్తీపట్టిన విద్యార్థిలోకానికి ఆఫ్లైన్ తరగతులు ఊరట కలిగించే అంశమని స్పష్టం చేశారు. పుస్తకాలు వితరణ వలన పిల్లలు విద్యాభ్యాసంపై మరింత శ్రద్ధ చూపుతారని పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ మిత్రమండలి ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నె కార్తీక్, కృష్ణకాంత్, చైతన్య రెడ్డి, శ్వేతా కిరణ్ మరియు రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ చతుర్వేది, రాజేందర్ లావణ్య, జయప్రకాష్ లు పాల్గొన్నారు. అనంతరం సర్వోదయ ట్రస్ట్ మరియు రోటరీ క్లబ్ ప్రతినిధులకు ప్రధానోపాధ్యాయులు స్వప్న, భోగయ్య, గ్రామ సర్పంచ్ పట్లే వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

## నిఖార్సైన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

### బిసి కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్




వికారాబాద్ బ్యూరో 27 సెప్టెంబర్ ప్రజాపాలన : నిజాం పాలనను అంతమొందించేందుకు రచన చేసింది శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 106వ జయంతి వేడుకలను జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అధ్యక్షతన జిల్లా బిసి సంక్షేమ అధికారి అన్నపరెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన వీరుడు బాపూజీ అని కొనియాడారు. నిజాం పాలనను అంతం చేయడానికి, తిరుగుబాటుకు రచన చేసింది బాపూజీనేనని గుర్తు చేశారు. బాపూజీ పోరాటాలను ఐదు రకాలుగా విడదీసుకోవాలని స్పష్టం చేశారు. మొదటిది భారత స్వాతంత్ర్య ఉద్యమం. రెండవది ముల్కీ ఉద్యమం. మూడవది 1969 తెలంగాణ పోరాటం. నాలుగవది తెలంగాణ ఉద్యమం. ఐదవది తన సామాజిక అభివృద్ధి. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూనే తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సమస్యల పైన దృష్టి పెట్టారు. ప్రత్యేక రాష్ట్రం తప్ప మరోదారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికారు. తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించారు. బాపూజీ ఆశయాలను సాధిస్తున్న ఏకైక ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, టిఆర్ఎస్ యువజన పట్టణ ప్రధాన కార్యదర్శి దత్తు, కేదార్ నాథ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## 'పుష్ప' దూకుడు అక్కడ కూడా షురూ ఐనట్టే!



అల్లు అర్జున్ – సుకుమార్ కాంబినేషన్లో 'పుష్ప' సినిమా రూపొందుతోంది. చిత్రీకరణ పరంగా ఈ సినిమా ముగింపుదశకి చేరుకుంది. ఎర్రచందనం అక్రమరవాణా నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. అడవి నేపథ్యంలో అనూహ్యమైన మలుపులతో ముందుకు సాగనుంది. ఇంతవరకూ తాను చేస్తూ వచ్చిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రను అల్లు అర్జున్ ఈ సినిమాలో పోషిస్తున్నాడు. ఆయన లుక్ ను డిఫరెంట్ గా డిజైన్ చేసిన తీరు అందరిలో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్ – ముత్తంశెట్టి మీడియా వారు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలు ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. మొదటి భాగాన్ని క్రిస్మస్ కానుగా డిసెంబర్ లో విడుదల చేయనున్నారు. ఇది పాన్ ఇండియా సినిమా .. తెలుగుతో పాటు వివిధ భాషల్లో విడుదల చేయనున్నారు. అలా మహారాష్ట్రలోను ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి మహారాష్ట్రలో థియేటర్లు ఓపెన్ కానున్నాయి. ప్రభుత్వం నుంచి అందుకు సంబంధించిన అనుమతులు కూడా వచ్చాయి. విడుదలకు ముస్తాబైన సినిమాలన్నీ అక్కడి థియేటర్లకు రావడానికి క్యూ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' కూడా డిసెంబర్లో థియేటయర్లకు రానుందనే టాక్ వచ్చింది. అదే జరిగితే అక్కడ 'పుష్ప' సినిమాకు గట్టి పోటీ ఎదురైనట్టేనని అంతా అనుకున్నారు. కానీ ఆ గండం కాస్తా గట్టెక్కేసింది .. 'లాల్ సింగ్ చద్దా' సినిమాను డిసెంబర్ లో థియేటర్లకు తీసుకురావాలనే ఆలోచనను వాయిదా వేసుకున్నారు. 'వాలెంటైన్స్ డే' సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారు. అందువలన ఇక ఇప్పుడు అక్కడ 'పుష్ప'కు గట్టి పోటీ లేనట్టే అయింది. ఇక ఆ స్థాయిలో అక్కడ 'పుష్ప' దూకుడును అడ్డుకునే సినిమాలేవీ లేవు. 'లాల్ సింగ్ చద్దా' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఒక వైపున దేశభక్తి .. మరో వైపున ప్రేమకథతో ఈ సినిమా సాగుతుంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యాక్షన్ .. ఎమోషన్స్ ఒక రేంజ్ లో ఉండనున్నాయి. ఈ సినిమాలో నాగచైతన్య ఒక ముఖ్యమైన పాత్రను పోషించాడు. ఆయన పాత్ర ద్వారానే ఎక్కువ ఎమోషన్ కనెక్ట్ అవుతుందని అంటున్నారు. తెలుగులోను ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. ఇంతవరకూ ఆమిర్ ఖాతాలో నమోదైన సంచలనం విజయాల్లో ఈ సినిమా కూడా చేరుతుందేమో చూడాలి.

## 'ఆర్ఆర్ఆర్' కొత్త రిలీజ్ డేట్ రెడీ ?



క్రేజీ భారీ మల్టీస్టారర్ 'ఆర్ఆర్ఆర్' సినిమా పోస్ట్ ఫోన్ అయిన సంగతి తెలిసిందే. అయితే, అక్టోబర్ 22 నుండి థియేటర్లు తిరిగి తెరవడానికి అనుమతిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దాంతో పెద్ద సినిమాలు తమ రిలీజ్ డేట్స్ ను ఫిక్స్ చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటించే అవకాశం ఉంది . ఇప్పటికే 2022 సంక్రాంతికి 'ఆర్ఆర్ఆర్' రిలీజ్ ను ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దాదాపు నాలుగు వందల కోట్లకు పైగా బడ్జెట్తో రూపొందుతున్న ఈ ప్యాన్ ఇండియా మూవీలో అజయ్ దేవగన్, సముద్రఖని, శ్రీయా అలాగే విదేశీ నటీనటులు కూడా నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పతాకం పై దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. మరి నేషనల్ రేంజ్ లో భారీ అంచనాలు ఉన్న నిజమైన మల్టీస్టారర్ కాబట్టి, ఈ సినిమాకి పోటీగా ఏ సినిమా రిలీజ్ కాదు.

## విడాకుల ప్రచారంపై శిల్పాశెట్టి ఇన్నాళ్టికి వివరణ



భర్త రాజ్ కుంద్రా అశ్లీల కేసులో అరెస్టైన రెండు నెలల తర్వాత జైలు నుండి విడుదలయ్యాడు. వ్యాపారవేత్త కుంద్రా అశ్లీల కంటెంట్ ను తయారు చేశాడని వాటిని యాప్ ల ద్వారా మార్కెటింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ కుంభకోణంలో కుంద్రా భార్య బాలీవుడ్ నటి శిల్పాశెట్టి కూడా స్కానర్ పరిధిలో ఉంది. ఇప్పటికీ తన భర్త అరెస్టు కేసు గురించి ప్రశ్నల నుండి తప్పించుకోలేని పరిస్థితిని శిల్పాజీ ఎదుర్కొంటున్నారు. ప్రెస్ లో ప్రసంగిస్తున్నప్పుడు శిల్పను రాజ్ గురించి పదే పదే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ ఆమెకు ఈసారి తగిన సమాధానం తోచింది. ఆమె సమాధానమిస్తూ.. "ప్రధాన రాజ్ కుంద్రా హూనా? ప్రధాన ఉస్కే జైసి లగ్తీ హూన్? నహీ నహీ.. ప్రధాన కౌన్ హూన్ (నేను రాజ్ కుంద్రా? నేను అతనిలా కనిపిస్తున్నానా? నేను ఎవరు)? అంటూ శిల్పాశెట్టి జవాబిచ్చారు.ఒక సెలబ్రిటీగా మీరు ఎప్పుడూ ఫిర్యాదు చేయకూడదు. మీరు ఎప్పటికీ వివరించకూడదు. యే మేరి జిందగీ కి ఫిలాసఫీ రాహి హై (ఇది నా జీవిత తత్వశాస్త్రం)... అని అన్నారు. అంతకుముందు రాజ్ గురించి ఆమెను ప్రశ్నించినప్పుడు తన భర్త ఏమి చేస్తున్నాడో తనకు తెలియదని చెప్పగా ఈసారి జవాబు మారింది.రాజ్ను జ్యుడీషియల్ కస్టడీ కింద ఆర్థర్ జైలులో ఉంచారు. కొన్ని యాప్ ల ద్వారా అశ్లీల చిత్రాల సృష్టి ప్రచురణకు సంబంధించిన కేసులో 46 ఏళ్ల రాజ్ కుంద్రాని అరెస్టు చేశారు. ఇటీవలే ఆయన బెయిల్ పై విడుదలయ్యాక శిల్పాశెట్టి తిరిగి తన సంసార జీవితాన్ని అతడితో పంచుకుంటున్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా శిల్పాశెట్టి తన భర్త నుంచి విడాకులు కోరుకుంటోందని కథనాలొచ్చాయి. కానీ దానికి కూడా శిల్పాశెట్టి తన వ్యవహార శైలితో కౌంటర్ వేశారు. తమ మధ్య బంధం మునుపటి కంటే బలపడిందని శిల్పాశెట్టి అనడం చర్చకు వచ్చింది. కొన్నిటిని మర్చిపోవాలంటే పనిలో పడిపోవాలంటూ ఇప్పుడు షో బిజ్ లో బిజీ అయిపోయింది. మునుముందు తన వ్యాపారకలాపాల్లోనూ బిజీ కానున్నారు. ఇక తన వారసులతో నిరంతరం శిల్పాశెట్టి సెలబ్రేషన్స్ కి సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.శిల్పా ఆగస్టులో పనిని తిరిగి ప్రారంభించింది. సూపర్ డాన్సర్ పై న్యాయమూర్తులలో ఒకరిగా కొనసాగుతున్నారు. ఇటీవల విడుదలైన హాస్యం.. హంగామా 2 తో ఒక దశాబ్దం తర్వాత శిల్పా సినిమాల్లోకి తిరిగి వచ్చారు. ప్రియదర్శన్ వల్ల ఇది సాధ్యమైంది. ఈ చిత్రం జూలై 23 నుండి డిస్నీ హాట్స్టార్లో ప్రసారం అవుతోంది. తదుపరి యాక్షన్ రొమాంటిక్ కామెడీ నికమ్మలో శిల్పాశెట్టి నటిస్తుంది. సబ్బీర్ ఖాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.రాజ్ జ్యుడీషియల్ కస్టడీలో ఆర్థర్ జైలులో కొంతకాలంగా ఉన్నాడు. కొన్ని యాప్ల ద్వారా అశ్లీల చిత్రాల సృష్టి ప్రచురణకు సంబంధించిన కేసులో 46 ఏళ్ల కుంద్రాని అరెస్టు చేశారు. అతడిని ముంబై పోలీసులు జూలైలో అరెస్టు చేశారు. సెప్టెంబర్ 20 న చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ భాజీపాలే ద్వారా రూ .50 వేల బాండ్ అందించినప్పుడు వ్యాపారవేత్తకు బెయిల్ మంజూరు అయింది.

## 'గాడ్ ఫాదర్'లో మెగాస్టార్ తో శోభన.. ?



మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్'లో మరో సీనియర్ హీరోయిన్ శోభన ఒక ప్రత్యేక పాత్రలో నటిస్తోందని తెలుస్తోంది. ఆమె పాత్ర ఎమోషనల్ గా ఉంటుందట. దర్శకుడు మోహన్ రాజా, ఆమె క్యారెక్టర్ ను ప్రత్యేకంగా డిజైన్ చేశాడట. మలయాళ వెర్షన్ లో 'మంజు వార్యర్' పాత్రనే తెలుగు వెర్షన్ లో శోభన నటిస్తోందని టాక్ నడుస్తోంది.ఇక ఈ సినిమాను మెగా అభిమానులకు ఫుల్ జోష్ ని ఇచ్చేలా సినిమాని తెరకెక్కించాలని దర్శకడు మోహన్ రాజా పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ఈ సినిమాలో మెగాస్టార్ లుక్ వెరీ స్టైలిష్ గా ఉండబోతుంది. అందుకే ఈ చిత్రం పై రోజురోజుకు అంచనాలు రెట్టింపు అవుతున్నాయి.కాగా ఇక ఈ సినిమాలో మెగాస్టార్ అనుచరుడి పాత్ర చాల కీలకంగా ఉంటుంది. ఆ పాత్రలో సల్మాన్ ఖాన్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలిమ్స్, ఎన్వీఆర్ సినిమా సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి.

## విజయ్ దేవరకొండ కథ ఏమైంది శివ నిర్వాణ?





టాలీవుడ్ లో విభిన్నమైన కథలతో .. విజయాలతో దూసుకుపోతున్న యంగ్ డైరెక్టర్లలో శివ నిర్వాణ ఒకరు. అనిల్ రావిపూడి తరువాత తన మార్కు చూపిస్తున్న దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకుంటున్నాడు. 'నిన్ను కోరి' సినిమాతో ఒక కొత్త ప్రేమకథను ఆయన ప్రేక్షకులకు పరిచయం చేశాడు. తనని ప్రేమించిన హీరోకి .. తనకి పెళ్లి అయిన తరువాత హీరోయిన్ ఆశ్రయం ఇవ్వడం కొత్త పాయింట్. ఈ సినిమా భారీ విజయంతో పాటు ఆయనకి అభినందనలు తెచ్చిపెట్టింది. ఆ తరువాత సినిమాగా ఆయన చైతూతో 'మజిలీ' సినిమా చేశాడు. ఈ సినిమాలోనూ ఆయన ప్రేమ – పెళ్లి అనే రెండు ఎమోషన్స్ ను కలుపుతూ అల్లిన కథ ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసింది. కథలోని ఈ రెండు అంశాల కారణంగా ఫ్యామిలీ ఆడియన్స్ ను ఈ సినిమా విపరీతంగా థియేటర్లకు రప్పించింది. అలా ఆ సినిమాతో సక్సెస్ ను అందుకున్న ఆయన ఇక ఫ్యామిలీ ఆడియన్స్ కోసమే చేసిన సినిమా 'టక్ జగదీష్. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన ఆయన ఇటీవలే ఈ సినిమాను థియేటర్లకు తీసుకొచ్చాడు. కథ పాతదే అనే టాక్ వినిపించింది. అయితే ఆ విషయాన్ని నానితో ఆయన ముందుగానే చెప్పించాడు కాబట్టి సమస్య లేదు. ఇక విజయ్ దేవరకొండతో తాను ఒక సినిమా చేయనున్నట్టు ఆయన కొంతకాలం క్రితమే చెప్పాడు. కథ విజయ్ దేవరకొండకి నచ్చిందని కూడా అన్నాడు. నాని సినిమా తరువాత ఆ ప్రాజెక్టు పట్టాలెక్కుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తరువాత ఎక్కడా కూడా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలేదు. వాయిదా పడిందనే టాక్ కూడా వినిపించడం లేదు. రీసెంట్ గా తాను మరో ప్రేమకథను రెడీ చేసుకుంటున్నట్టుగా శివ నిర్వాణ చెప్పడం .. %చీచీ%4 అనే హ్యాష్ ట్యాగ్ ఇవ్వడం వలన విజయ్ దేవరకొండతో సినిమా లేనట్టేననే విషయంలో కొంచెం కొంచెంగా క్లారిటీ వస్తోంది. శివ నిర్వాణ వైజాగ్ బీచ్ లో .. ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని తన తదుపరి సినిమా కోసం కథను రెడీ చేసుకుంటున్నాడు. తాను ఒక ప్రేమకథను రాసుకుంటున్నానీ .. సముద్రంలోకి కెరటాల మాదిరిగా ఆ ప్రేమకథ చాలా స్వచ్ఛంగా ఉంటుందని వీడియో చేస్తూ మరీ చెప్పాడు. దాంతో ఆయన విజయ్ దేవరకొండ కోసం రెడీ చేసుకున్న కథ పక్కన పెట్టేసినట్టేనని అనుకోవాలి. పాన్ ఇండియా కథలపైనే విజయ్ దేవరకొండ దృష్టి పెడుతూ ఉండటమే ఈ సినిమా కథ కార్యరూపాన్ని ధరించకపోవడానికి కారణమని చెప్పుకుంటున్నారు. ఇక శివ నిర్వాణ రెడీ చేస్తున్న ప్రేమకథలో నాయకుడు నాగచైతన్యనే అనే టాక్ మాత్రం బలంగానే వినిపిస్తోంది.

## మహా సముద్రం ట్రైలర్ కి 7 మిలియన్ వ్యూస్!




శర్వానంద్, సిద్దార్థ్, అదితి రావు హైదరి, అను ఇమ్మాన్యుయేల్ ప్రధాన పాత్రల్లో అజయ్ భూపతి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం మహా సముద్రం. %ూఖ% ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని సుంకర రామబ్రహ్మం నిర్మిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కి సిద్దం అవుతుండటం తో చిత్ర యూనిట్ ఇటీవల ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. సోషల్ మీడియాలో ట్రైలర్ వైరల్ అవుతూ ఉండగా, యూ ట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ 7.1 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకుంది. అంతేకాక 200కే కి పైగా లైక్స్ ను సొంతం చేసుకోవడం జరిగింది. జగపతి బాబు, రావు రమేష్, గరుడ రామ్ లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం చైతన్ భరద్వాజ్ అందిస్తున్నారు. రాజ్ తోట సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. ప్రవీణ్ కేఎల్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 14 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989